వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 08, జూన్ 2024 | 16 పేజీలు




## వరదల వలన ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

16వ పేజీలో

**ములుగు, ప్రభాతవార్త :**

వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వరదల కారణంగా ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు తగిన జాగ్రలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూచ (సీతక్క) అన్నారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు అనేక గ్రామాలు నీట మునిగి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితిని అధికారులు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ ఎడాది ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగకుండా అధికారులు

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న ఘన విజయం



16వ పేజీలో

- 18,500 ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థిపై తీన్మార్ మల్లన్న విజయకేతనం
- ఇప్పటికే 49 మంది ఎలిమినేషన్
- రెండవ ప్రాధాన్యతలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ అంతిమంగా కాంగ్రెస్ విజయం

**ప్రభాతవార్త ప్రతినిధి హనుమకోండ**

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నల్లగొండలోని దుప్పలపల్లి గిడ్డంగులు మూడవరోజు కొనసాగింది. మొదటి ప్రాధాన్యతా ఓట్లలో ఫలితం తేలకపోవడంతో రెండో ప్రాధాన్యతా ఓట్లను లెక్కించారు. ఇందులో భాగంగా ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగింది. కాగా 48 మంది ఎలిమినేట్ అయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మధ్య నువ్వా నేనా అన్నట్టు పోటీ వచ్చింది. గత మూడు రోజుల నుండి ఉత్కంఠ భరితపోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయకేతనం ఎగురవేశారు.
తీన్మార్ మల్లన్న విజయానికి అవసరమైన కోటా రాకపోవడంతో 49వ ఎనిమినేషన్ లో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఓట్ల లెక్కింపులో రెండవ ప్రాధాన్యత ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 18,500 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఇప్పటివరకూ 48 మంది అభ్యర్థులను ఎలిమినేట్ చేశారు. 48 మంది అభ్యర్థుల్లో కాంగ్రెస్, భారాస అభ్యర్థులకు పోటాపోటీగా ఓట్లు షేర్ అవుతున్నాయి. భాజపా అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఎలిమినేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కాంగ్రెస్ (తీన్మార్



# అకాల వర్షాలతో ఆగమవుతున్న అన్నదాత

2 లో..

- నష్టాల ఊబిలో కూరుకుపోతున్న రైతులు
- కనీసం పెట్టుబడులకు నోచుకోని దీన స్థితి
- ఆర్థికంగా నష్టాల బాటలో కౌలు రైతులు
- హమాలీలు, లారీల కొరతతో మరింత ఆలస్యం
- క్వింటాలుకు రూ. 500 లు బోనస్ ఇవ్వాలి

తడిసి, రంగు మారిన ధాన్యం

కొనుగోలుతో ఊరట ?

**ములుగు, ప్రభాతవార్త :**

అకాల వర్షాల కారణంగా అన్నదాత ఆగమాగ మయ్యాడు. చేతి కొచ్చిన పంట నీటి పాలుకావడంతో రైతుల ఆందోళనకు అవదుల్లేవు. సుమారు 20 రోజుల పాటు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన అకాల వర్షాలతో అతలాకుతల మయ్యారు. ప్రధానంగా ములుగు జిల్లా రామప్ప చెరువు ఆయకట్టు పరిధిలో వరిపైర్లు కోతకు రాగా, వరి కోత మిషన్ల కోసం ఎదురు చేసిన రైతులు వచ్చిన కొద్దిపాటి



# నేడు మృగశిర కార్తె

చేపలకు యమ డిమాండ్

సాగుకు సన్నద్ధమవుతన్న రైతులు

8 లో..



వాతావరణం లో మార్పులు

**పరకాల-ప్రభాతవార్త:**

మృగశిర కార్తె ఆరంభం కాగానే వాతావరణంలో అనేక మార్పులు వస్తాయి.ఆకాశం మబ్బులతో కూడుకొని గాలిలో తేమశాతం పెరుగుతుంది.రోహిణి కార్తె వరకు వేసవి తాపంతో అల్లాడిపోయిన ప్రజలకు మృగశిర కార్తె ఉపశమనం కలిగిస్తుంది.ఎండలు తగ్గిపోయి వర్షాలు మొదల వుతాయి. నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకి విస్తారంగా వర్షాలు కురుస్తాయి.పరకాల డివిజన్ పరిధిలో తొలకరి వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఇప్ప టికే విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు పొలాల్లో వేయ నున్నారు. మృగశిర కార్తెలో వ్యవసాయ పనులు ప్రారంభిస్తే సాగు చేసిన పంటలు తెగుళ్లు, చీడపీడల బారినపడకుండా అధిక దిగుబడి వస్తుందని వారి నమ్మకం.

**వంటకాల ప్రత్యేకం...** మృగశిర కార్తె ప్రారంభం రోజు వండే వంటకాలకు ప్రత్యేకత ఉంటుంది.కురిసే తొలకరి వర్షాలతో వాతావరణం చల్లబడి శరీరంలోని ఉష్ణోగ్రత తగ్గుతుంది.దీంతో



8లో

# నకిలీ వైద్యులపై రాష్ట్ర వైద్యమండలి తనిఖీలు

మరిపెడలో అడుగడుగునా శంకర్‌దాదాలే

పెట్రేగిపోతున్న నకిలీ వైద్యసిబ్బంది

**మరిపెడ, ప్రభాతవార్త**

నకిలీ వైద్యులపై రాష్ట్ర వైద్యమండలి కొరఢా ఝులిపిస్తున్నారు. మున్సి పాలిటి

# అకాల వర్షాలతో ఆగమవుతున్న అన్నదాత

మొదటి పేజి తరువాయి

వరికోత మిషన్లతో కోతలు ప్రారంభించారు. ఆ వెంటనే అకాల వర్షాలు రావడంతో వరి కోతలు నిలిచిపోయాయి. సుమారు 20 రోజుల పాటు అకాల వర్షాలు కురువడంతో రైతులకు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిని



నెలకొంది. వరి పైరు కోత దశకు రావడంతో కోతలు చేపడతామని అనుకునే లోపే వర్షాలు ఆశనిపాతంగా మారాయి. కొంత మంది వరి పైరును కోసి వడ్లను పొలాల వద్దనే ఉంచగా వర్షాలకు తడిసి ముద్దయి పోయాయి. టైర్లతో నడిచే వరికోత మిషన్‌లు కోసే వరి పొలాలు వర్షాలతో నేలంతా తడిసి వరికోతలు కోయలేని పరిస్థితి నెలకొంది. వరి కోతలు కోసిన వారి పరిస్థితి మరీ దయనీయంగా మారింది. టైర్ల మిషన్‌లతో ఎకరా పొలం కోస్తే రూ. 2 వేల నుండి రూ. 2500 ల వరకు ఖర్చు అయ్యేది. అయితే విధిలేని పరిస్థితిలో టైర్ల మిషన్‌లు నడువక పోవడంతో చైన్ మిషన్‌లను ఆశ్రయించాల్సి వచ్చింది. చైన్ మిషన్‌లు ఒక ఎకరం పొలం కోయాలంటే కనీసం గంటన్నర సమయం పడుతుంది. గంటకు రూ. 3500 లు ఈ



లెక్కన ఎకరాకు రూ. 5 వేలు ఖర్చు వచ్చి రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఎంతో శ్రమకోర్చి కోసి ధాన్యంను ఇంటికి తీసుకు వచ్చి ఆరబోస్తే రోజు కురిసే వర్షాలకు తడుస్తుండటంతో మరింత నష్టం చవి చూడాల్సి వచ్చింది. ప్రతి రోజు ఉదయం వడ్లను ఆరబోయడం వర్షాం వస్తుండటంతో సాయంత్రానికి ధాన్యం రాశులు చేయడంతో దీనికి ప్రతి రోజు నలుగురు కూలీలు అవసరం పడుతుండటంతో ఆర్థిక భారం పడేది. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుపోతే మాయిశ్చర్ సరిగా లేదని, హమాలీల కొరత, లారీల కొరత ఉండటంతో రైతులు పరిస్థితి మరీ దయనీయంగా ఉండటంతో వారి ఇబ్బందులు వర్ణనాతీతం. ఇప్పటికీ ఇంకా వరి ధాన్యం ఆరబెడుతూ అరిగోస పడుతున్నారు. ఎక్కడ చూసిన వరి ధాన్యం కనిపిస్తుండటం, రోడ్డుపైన ధాన్యం రాశులు, వరి ధాన్యం నింపిన బస్తాలు ఉండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి వెంటనే రైతుల ధాన్యం పోయేలా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఏజెన్సీ గ్రామాలను పర్యటించిన మంత్రి సీతక్క

కొత్తగూడ ప్రభాతవార్త



మండలం లోని మోకాళ్ళ పల్లి గ్రామంలో గిరిజన ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి పండుగకు ముఖ్య అతిధిగా మంత్రి సీతక్క గురువారం రావడంతో పెద్దమ్మతల్లి భోనాలు శివ సత్తులు నెత్తిన ఎత్తుకొని ఆదివాసీ వాయి ధ్యాలతో నృతం చేస్తు పెద్దమ్మ తల్లి గుడి వద్దకు చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎంచగూడెం గ్రామంలో పార్టీ కార్య కర్తలు వాసం కిశందర్,వాసం సువర్ణ ఇటీవల అనార్యోగంతో మృతి చెంద డంతో ఆ కుటుంబాలను పరామర్శించారు.సాధిరెడ్డిపల్లి గంగాదేవికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపి గా పోటిచేసిన బలరాంనాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించి నందుకు గంగారం,కొత్తగూడ మండల ప్రజలకు కృతజ్ఞులు తెలిపారు.ఆమె వెంట ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్ మండల జడ్పీటీసి పుష్పలత శ్రీనివాస్, అధ్యుక్షులు వజ్జ సారయ్య,చల్లా నారాయణరెడ్డి,సుంకరబోయిన మొగిళీ గూడూరు సిఐ బాబురావు,ఎస్సైలు దిలీప్,రవికుమార్,నగేష్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలి

**-సుందిళ్ల, మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**- ఎన్ డి ఎస్ ఏ సూచనల ప్రకారం కొనసాగుతున్న తాత్కలిక మరమ్మతు పనులు**

**-గత ప్రభుత్వం కమిషన్ల కోసం చూస్తే మా ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తున్నది**

**-జ్యుడీషయల్ ఎంక్వయిరీ తర్వాత ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన దోషులకు శిక్ష తప్పదు...**

**-భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**-హెలికాప్టర్ ద్వారా బ్యారేజీలలో జరుగుతున్న మరమ్మత్తు పనుల పరిశీలన**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తుల పనులు యుద్ద ప్రాతిపదికన పూర్తి కావాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారెజీల వద్ద జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆయన ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. శుక్రవారం బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పెద్దపల్లి జిల్లా సుందిళ్ళ వద్ద పార్వతి బ్యారేజ్ ను సందర్శించి అక్కడి నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అన్నారంకు హెలిక్యాపార్ట్ ద్వారా చేరుకున్న మంత్రికి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే స్వాగతం పలికారు. అక్కడి నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అన్నారంకు హెలిక్యాపార్ట్ ద్వారా చేరుకున్న మంత్రికి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే స్వాగతం పలికారు. అక్కడి నుండి



సరస్వతి బ్యారేజ్ చేరుకొని గ్రౌటింగ్ పనులు, సీసీ బ్లాక్స్ఐ అమరుస్తున్న విధానాన్ని పరిశీలించి ఇరిగేషన్ ఈఈని పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేడిగడ్డకు చేరుకొని ఎల్ అండ్ విశ్రాంతిలో భవనంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం మేడిగడ్డకు చేరుకొని ఎల్ అండ్ విశ్రాంతిలో భవనంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ లో జరుగుతున్న పనులను బ్యారేజి దిగువకు చేరుకొని మొదటగా 17,20 నంబర్ పిల్లర్లు వద్ద గల గేట్లను పరిశీలించి అక్కడి నుండి 20వ నెంబర్ పిల్లరు వద్ద పగుళ్ల ఏర్పడ్డ ప్రాంతాన్ని పరిశిలించి పగుళ్ల ఏవిధంగా పూడ్చుతున్నారని, జరుగుతున్న పనుల వివరాలను ఎల్ అండ్ టి ఇంజనీర్లని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ డ్యామ్ సేప్టీ అథారిటి (ఎన్‌డిఎస్‌ఎ) కమిటి సిఫార్సుల మేరకు వర్షాకాలంలో నీటిని ఎగువకు ఎత్తిపోసేందుకు కుంగిన బ్యారేజీలలో జరుగుతున్న మరమ్మత్తుల పనులను క్షేత్ర స్థాయిలలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇప్పటి వరకు జరుగుతున్న పనులను ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించారని, బ్యారేజీల లో జరుగుతున్న మరమ్మత్తుల పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. బ్యారేజిల వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం జరిగిందని అన్నారం ప్రాజెక్ట్ లో 60 శాతం పనులు, మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ లో 80 శాతం మరమ్మత్తు పనులు పూర్తి కావచ్చాయని సుందిళ్ళలో మాత్రం పనులు నత్తనడకన సాగుతున్నాయని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నత్త నడకపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు రాక ముందే పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టడానికి గతః ప్రభుత్వం 94 వేల కోట్ల ఖర్చు చేస్తే కేవలం లక్ష ఎకరాల ఆయకట్టు మాత్రమే తయారైందని, అది కూడా ఇప్పుడు కుంగుబాటుకు గురైందని, కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మూడు బ్యారేజీలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.గత ప్రభుత్వం చేసిన 94 వేల కోట్ల రూపాయలకు వడ్డీ కడుతున్నామని అన్నారు.అందులో మూడు బ్లాకులు గేట్లు ఎత్తి ఉంచాలని అలా ఉంచితే బ్యారేజీకి నష్టం వాటిల్లదని చెప్పడం జరిగిందని, ఎన్‌డిఎస్ ఏ నేషనల్ డ్యాన్స్ సేప్టీ అథారిటీ కమిటీ సూచనల మేరకు మేడిగడ్డ బ్యారేజ్ ను నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టి, అన్నారంను ఆఫ్రాన్ కన్స్ట్రక్షన్స్, సుందిళ్ల బ్యారేజీని నవయుగ కంపెనీతో మరమ్మతులు చేపిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై జ్యూడిషియల్ విచారణ నడుస్తుందని, ప్రస్తుతం బ్యారేజ్ మరమ్మత్తు పనులను తాము కొనసాగిస్తున్నామన్నారు. గతంలో విజిలెన్స్ఐ ఎంక్వయిరీ జరిగిందని విజిలెన్స్ఐ ఎంక్వయిరీలో వచ్చిన నివేదిక ప్రకారం మాజీ ఇరిగేషన్ ఇంజనీరింగ్ ఇన్ ఛీఫ్ ను విధుల నుండి తప్పించామని, జ్యుడిషీయల్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులకు శిక్ష తప్పదని అన్నారు. 94 వేల కోట్ల అప్పుతో ప్రాజెక్టు కట్టి లక్షా ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదని, పాలముఊరు రంగారెడ్డికి 23,500 కోట్లు పెట్టి ఒక్క ఎకరా ఆయకట్టుకు నీరు ఇవ్వలేదని, సీతారామ ప్రాజెక్టుకు 7 వేల కోట్లు ఖర్చు పెట్టి ఎకరా ఆయకట్టుకు నీరు ఇవ్వలేదని అన్నారు.గత ప్రభుత్వం కమీషన్ల కోసం ఆశపడ్డారే తప్ప సీరియస్ గా ఏ ఒక్క పని జరుగలేదని అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే తుమ్మిడిహట్టి దగ్గర 38 వేల కోట్లతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు డిపిఆర్ సిద్దం చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టు పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే కాళేశ్వరం ప్రాజెక్టు కరెంటు బిల్లే 10 వేల కోట్ల వస్తుంది అన్నారు. గత ప్రభుత్వం చేసిన పని లక్షల కోట్లు ఖర్చుపెట్టి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. రాబోయే నాలుగున్నర సంవత్సరాలలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎకరాలు సాగులోకి తీసుకురావడానికి తమ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇవ్వలేదని గత ప్రభుత్వ నాయకులు తెలిపారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర జల వనరుల శాఖ మంత్రిని కలిస్తే అసలు జాతీయ హోదా కోసం వారు. దరఖాస్తు చేయలేదని అన్నారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కోరితే 60 శాతం నిధులు కేంద్రం నుండి కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. తుమ్మిడి హట్టి నుండి ఎల్లంపల్లి వరకు గతంలోనే డిజైన్ చేశామి డిపిఆర్ ప్రకారం పనులు పూర్తి చేస్తామని ఆ విషయాన్ని తాము మ్యానిఫెస్టోలో కూడా ప్రకటించినట్లు మంత్రి గుర్తు చేశారు. ఎల్ అండ్ టి ఇంజనీరింగ్ చీఫ్ మాట్లాడుతూ ఎన్‌డిఎస్ ఏ కమిటి సూచనల మేరకు జిఆర్‌ఎస్‌ఏ కమిటి సూచనల మేరకు జిఆర్‌పి టెస్ట్, ఈఆర్‌పిటెస్ట్, స్కైండ్ ఫైల్స్, ఇంటిగ్రెటిసిటి, చేయమన్నారని గేట్లు ఎత్తి ఉంచాలని తెలిపారి అన్నారు. వరదలు వస్తే 5 మీటర్లఎత్తులో జియోట్యూబ్ లు ఏర్పాటు చేస్తే నీటిని ఆపితే ఎత్తిపోయొచ్చునని, సుందిళ్లలో 9 మీటర్లు ఆపితే ఎత్తి పొయొచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పి కిరణ్ ఖరే , ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, రామగుండం, భూపాలపల్లి శాసనసభ్యులు మక్కన సింగ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, ఓ అండ్ జనరల్ అనిల్ కుమార్, ఓ అండ్ ఎం పరిపాలన నాగేందర్, క్వాలిటి కంట్రోల్ సీఈ వెంకటరెడ్డి, ఈఈ తిరుపతి రావు, ఎల్‌అండ్‌టీ, అస్కాన్, నవయుగ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు

**అభినందించిన జిల్లా క్రీడల అధికారి తుల రవి**

ములుగు, జూన్ 7, ప్రభాతవార్త

తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 వ తేదీలలో హన్మకొండ జవహర్ లాన్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ములుగు జిల్లా ఏటూరునాగారం క్రీడాకారులు 8 మెడల్స్ గెలుపొందారు. వీరిని జిల్లా యువజన క్రీడల అధికారి తుల రవి అభినందించారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వ ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పించిందని, ఎంబీబీఎస్, అగ్రికల్చర్, బీటెక్ వివిధ కోర్సుల్లో క్రీడల సర్టిఫికేట్స్ ఉపయోగపడతాయని, అలాగే మానసిక శారీరకారోగ్యం ఉంటుందని ఆయన తెలిపారు. ఎనిమిది మెడల్స్ సాధించడంలో విద్యార్థులను ప్రోత్సహించిన జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి, కోచ్ పర్వతాల కుమారస్వామిలు తుల రవి అభినందించారు. రాష్ట్ర స్థాయిలో 8 మెడల్స్ సాధించిన సంజన గోల్డ్ మెడల్, వైష్ణవి దేవి సిల్వర్ మెడల్, హరిప్రియ బ్రాంజ్ మెడల్, అఫ్రోజ్ సిల్వర్ మెడల్, మనీషా బ్రాంజ్ మెడల్, రాధిక బ్రాంజ్ మెడల్, నిక్షిత బ్రాంజ్ మెడల్ లు సాధించగా వారిని ప్రతి ఒక్కరు అభినందించారు.

గూడూరు వార్త

# పంచాయతి కార్మికుల వేతనాలు చెల్లించాలి

కేసముద్రం, జూన్ 7, ప్రభాతవార్త

పంచాయతి కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి జిల్లె జయరాజ్ డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం కేసముద్రం మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కార్మికులకు గత తొమ్మిది మాసాలుగా వేతనాలు రావడం లేదన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారే కార్మికులుగా పని చేస్తున్నారని, వేతనాలు రాక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. గ్రామపంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని తొలిగించాలని, నెలకు రూ.26వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేసారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించకుంటూ పూర్తిగా కార్మికులు విధులను బహిష్కరిస్తారని స్పష్టం చేసారు. ఈమేరకు అధికారులకు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్మికుల యూనియన్ ప్రతినిధులు జాటోతు మంగీలాల్, గంధసిరి వెంకటేశ్వర్లు, వెంకన్న, అనిల్, లక్ష్మణ్, బాల్య, శ్రీనివాస్, భాస్కర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి

గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలోని పలు విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యు శుక్రవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో ఉన్న విత్తనాల స్టాకును, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. డీలర్లు విత్తనాలు కొనుగోలు చేసిన వివరాలను పరిశీలించారు. విత్తన చట్టానికి లోబడి మాత్రమే డీలర్లు విత్తనాలు విక్రయించాలని, వ్యవసాయశాఖ ఆదేశాలను పాటించాలని కోరారు. విత్తనాలు ఖరీదు చేసిన ప్రతి రైతుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, దుకాణాల్లో ఉన్న స్టాకును సూచించే విధంగా స్టాకు బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. రైతువారీ రిజిష్టర్లను తప్పకుండా నిర్వహించాలన్నారు. నిబంధనలను అతిక్రమించే డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి ఆల్లె రాకేష్ ఉన్నారు.

# మట్టెవాడలో ఘనంగా పెద్దమ్మతల్లి పండుగ

గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలోని మట్టెవాడ గ్రామంలో మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్న పెద్దమ్మతల్లి వేడుకలు శుక్రవారం నాటితో ముగిసాయి. ప్రతి సంవత్సరం ఈ గ్రామంలో ఆదివాసీల ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా పెద్దమ్మతల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. చివరిరోజు అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామాన్ని పాడిపంటలతో చల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, బిజ్జ పొట్టయ్య, బిజ్జ నర్సయ్య, పూనెం లక్ష్మీనారాయణ, వాసం వీరస్వామి, రేగ వజ్జయ్య, ఈసం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి మాజీ ఎంపి పరామర్శ

కేసముద్రం, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలోని కల్వల గ్రామానికి చెందిన కోనేరెడ్డి యాకుబ్‌రెడ్డి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మానుకోట మాజీ ఎంపి మాలోతు కవిత శుక్రవారం పరామర్శించారు. యాకుబ్‌రెడ్డి మృతి పట్ల తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు. కవిత వెంట ఆమె అనుచరగణంలోని పలువురు పాల్గొన్నారు.

# బడిబాట సమావేశానికి హాజరైన డెవలప్మెంట్ ఆఫీసర్ సముద్రాల సునీత

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమానికి హాజరై పాఠశాల డెవలప్మెంట్ ఆఫీసర్ సముద్రాల సునీత హాజరై ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనితా దేవి మాట్లాడుతూ.. బడి బాట ప్రోగ్రాంలో భాగంగా పాఠశాలలో చేర్పుల విషయంలో హౌస్ టు హౌస్ సర్వేనే చేసి పిల్లలను చేర్పుకునే కార్యక్రమాలను ఏర్పాటు చేశామని ప్రిన్సిపల్ అనీతా దేవి అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కేజీబీవీ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పి.హెచ్.సి సెంటర్ పునరుద్ధరించాలి

నడికూడ మాజీ సర్పంచ్ రవీందర్‌రావు

నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండల కేంద్రంలో ప్రాథమిక చికిత్స కేంద్రం( పి.హెచ్.సి) సెంటర్ పునరుద్ధరించాలని పరకాల ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్‌రావు అన్నారు.గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణకు మండల కేంద్రంలో ప్రాథమిక సంరక్షణ కేంద్రం మంజూరు చేయడం జరిగింది.ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున పిహెచ్‌సి శంకుస్థాపన పనులు మధ్యలోనే ఆగాయని తెలిపారు.పిహెచ్‌సి సెంటర్‌ను కాంగ్రెస్ మండల నాయకులు పక్క గ్రామానికి తరలించే ప్రయత్నం చేస్తున్నారనే సమాచారం ఉందని దీనిపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చొరవ తీసుకొని మండల కేంద్రంలోనే పి.హెచ్.సి కేంద్రాన్ని పునరుద్ధరించాలని కోరారు.దీని వలన మండలంలోని 14 గ్రామాల ప్రజలకు అత్యవసర సేవలు అందుతాయన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన జన్ను ఎల్లమ్మ ఇటీవల మృతి చెందగా పలువురు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం అందజేసారు. కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు శుక్రవారం ఎల్లమ్మ కుటుంబ సభ్యులను కలిసి బియ్యం అందజేసారు. అదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో కూడా ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసారు. బిజెపి మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కూడా ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం అందజేసారు. వారి వెంట ఆయా పార్టీల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ ఒకరు మృతి-మరొకరికి తీవ్రగాయాలు

కేసముద్రం, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలోని పెనుగొండ క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న మండలంలోని సబ్‌స్టేషన్‌తండాకు చెందిన గుగులోతు వీరన్న (46) అక్కడికక్కడే మృతి చెందగా అదే తండాకు చెందిన గుగులోతు వెంకన్నకు తీవ్రగాయాలయ్యాయి. కేసముద్రం ఎస్ఐ వంశీధర్ తెలిపిన ప్రకారం సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పెనుగొండ క్రాస్‌రోడ్డు వద్ద మానుకోట వైపు నుండి వస్తున్న ఓ లారీ అటువైపు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో వాహనంపై ఉన్న వీరన్న తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా అదేవాహనంపై ఉన్న గుగులోతు వెంకన్న తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రగాయాలైన వెంకన్నను వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారని, జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్ఐ వంశీధర్ తెలిపారు.

# ఆటో ఢీకొని యువకుడు మృతి

కొత్తగూడ జూన్ 7 ప్రభాతవార్త



ఆటో ఢీకొని యువకుడు బాల్యారాజ్‌కుమార్(30) మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని జీవల్ నగర్ గుంజేడు రోడ్‌లో జరిగింది.గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.రాజ్‌కుమార్ పని నిమిత్తం గుంజేడు రోడ్డు పై నడుచు కుంటూ వెళుతున్న క్రమంలో ఆటో ఢీ కొట్టిపోవడంతో తీవ్ర గాయాలు కావడంతో ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులు ఆటో దిగి గాయాలైన రాజ్‌కుమార్‌ను ఎవరికి కనబడకుండా రోడ్డు పక్కకు పెడ్డి వెళ్లిపోయారని జాతర కు పోయి వస్తున్న వ్యక్తులు రక్తం మడుగులో ఉన్న రాజ్‌కుమార్ చూసి 108 కు సమాచారం ఇవ్వడంతో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడని తెలిపారు.ఎస్సై దిలీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# దామెర చెరువు నాలాల పునరుద్దరణ జరిగేనా?

**-వర్షాకాలం టు**

**వర్షాకాలం-చర్యలు శూన్యం**

**-ఆందోళనలో లోతట్టు వాసులు**

పరకాల-ప్రభాతవార్త

వర్షాకాలం నుంచి వర్షాకాలం వరకు..సేమ్ టు సేమ్ అయినా లోతట్టు ప్రాంత వాసుల వేతలు మాత్రం తీరడం లేదు.వానలు కురిసినప్పుడల్లా లోతట్లు ప్రాంతాలు జలమయమై పోతాయి.ఆ సమయంలో ఆ ప్రాంత వాసుల బాధ వర్ణనాతీతం.ఆ సందర్భంలో పురపాలక సంఘం,ప్రజా ప్రతినిధులు సందర్శించి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించి పోవడం షరా మామూలే.ఆ తర్వాత ఆ ప్రాంతంపై కనీసం దృష్టి సారించక పోవడానికి గత వర్షాకాలంలో లోతట్టు ప్రాంతంలో పెరిగిన దొంగ గడ్డియే సాక్ష్యంమంటోంది.పురపాల సంఘంగా



ఎదిగినప్పటి నుంచి ఒకప్పటి గ్రామీణ ప్రాంతమైన దామెర చెరువు ఆయకట్టు భూమి అంతా కాలనీల మయంగా మారింది.ఆ గ్రామీణ ప్రాంతం పురపాలక సంఘం పరిధిలోని ఎలాంటి అభివృద్దికి నోచుకోకపోవడం రెండు దశాబ్దాల కాలం చెబుతున్నాది.అస్తవ్యస్థ డ్రైనేజీ వ్యవస్థతో లోతట్టు ప్రాంతాలు నేటికీ విలవిలలాడు తూనే ఉన్నాయి. పరకాల-హుజురాబాద్ ప్రధాన రహదారిలో అసంతృప్తి సైడ్ డ్రైనేజీతో ఆర్టీసీ డిపో తూర్పు ప్రక్క ప్రాంతమంతా ఏడు నెలల పాటు జలదిగ్బంధంలో ఉండిపోతునే ఉంటుంది. అయినా ఆ ప్రాంతంలో పురపాలక సంఘం కనీస ప్రత్యామ్నయ చర్యలు సైతం తీసుకోకపోవడం,వారి అధికార దక్షతను,పురపాలక ప్రజా ప్రతినిధుల పనితీరును సాక్షత్కరిస్తుంది.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని హెచ్చరిస్తున్న ఇక్కడ ఎవరికి చీమకుట్టినట్లు కూడా అనిపించడం లేదు.రాష్ట్రమంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ లోతట్టు ప్రాంతాలలో తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని చెబుతున్న పరకాల పాలకులకు చెవికి ఎక్కడం లేదని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమ గోడు చెప్పుకోవడం తప్ప పట్టించుకునే నాధుడే లేడని పాలకులను ఈసడించుకుంటున్నారు. అంతకుమించి ఏముందని నిట్టూర్పు విడుస్తున్నారు.




## దళితుల సమిష్టి కృషితో బిజెపి విజయం

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్**

పరకాల, జూన్ 7, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో 8మంది ఎంపీలు గెలిచిన,దేశంలో ఎన్డీఏ కూటమికి అత్యధిక సీట్లు వచ్చిన,ఈ విజయంలో ఎస్సీ ఓటు బ్యాంకు కీలకంగా మారిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బిజెపికు మద్దతు ఇవ్వడంతో ఎస్సీలకు ఓట్లు అత్యధికంగా బిజెపి ఎన్డీయేకు దోహదపడ్డాయని పేర్కొన్నారు.దళితులను బిజెపి వైపు ప్రభావితం చేయడంలో సఫలీకృతులయ్యారని తెలిపారు.అందుకే ఎమ్మార్పీఎస్ నాయకుల కృషి చాలా ఉందని మొత్తంగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు శక్తిమించి కష్టపడ్డారని అన్నారు.షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ భరోసా ఇచ్చారని చెప్పారు.మోదీ ఎస్సీ వర్గీకరణ హామీని నిలబెట్టుకుంటారని తాను విశ్వసిస్తున్నానని తెలిపారు.ప్రధాని మోదీతోనే తమ జాతి,ఈ దేశ సంక్షేమం ఆధారపడి ఉందన్నారు.మాదిగల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఎందరో రాజకీయ నాయకులను కలిశామని గుర్తు చేశారు.కాంగ్రెస్ ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలను మోసం చేసిందని విరుచుకుపడ్డారు.2013లో ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ ఇచ్చినమాట నిలుపుకోకుండా మోసం చేశారని మండిపడ్డారు.అధికారంలో ఉన్నప్పుడు పార్లమెంట్‌లో బిల్లు పెట్టలేదని,ప్రతిపక్షంలో ఉండి కూడా ఆ పార్టీ మాదిగలను మోసం చేసిందన్నారు.మాట ఇస్తే నిలుపుకునే వారిలో మోదీని మించినోళుల లేరని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్‌కు దేశ ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు.

## దశాబ్ది డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-పిఏసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి**

పరకాల, జూన్ 7, ప్రభాతవార్త



రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకాన్ని ప్రారంభించినట్లు మాధారం పిఏసిఎస్ చైర్మన్ నలెల్ల లింగమూర్తి తెలిపారు. శుక్రవారం పరకాల పట్టణంలో వరంగల్ సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్ పథకాన్ని లాంఛంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకానికి 8.10 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు తెలిపారు. రూ.10లక్షలు ఆపైన డిపాజిట్లపై అదనంగా వడ్డీ చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి పరకాల మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకొని పరకాల డీసీబీ బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదాసం సీఈవో రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## వేతన సవరణను వెంటనే అమలు చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:

టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో ఏప్రిల్ 2021 నుండి ఆర్టీసి ఉద్యోగులందరికి రావలసిన వేతన సవరణ ప్రతిపాదనలు యాజమాన్యానికి సమర్పించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వారు ఆర్టీసి సవరణ ప్రతిపాధనలు యాజమాన్యానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, ప్రెసిడెంట్ ఎన్.బాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బి.కాళీదాసు, జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ త్రిలోచన, సహాయ కార్యదర్శి సలోద్దీన్, జిల్లా కార్యదర్శి పిల్లి రమేష్ పాల్గొన్నారు.



## ఇందిరా పార్కు వద్ద జరిగే రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

**-టిజిఎస్ఆర్టిసి బహుజన వర్కర్స్ యూనియన్ పిలుపు**

ప్రభాతవార్త-బాలసముద్రం:

ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగే ఒక్క రోజు రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని ఆర్టీసి బహుజన వర్కర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. ఏ ప్రభుత్వం వచ్చినా ఆర్టీసి కార్మికులకు మోసం చేస్తూనే ఉన్నామని బముజన వర్కర్స్ యూనియన్ ప్రభుత్వ విధానాలను ఖండించింది. ఆర్టీసిలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి బహుజన వర్కర్స్ యూనియన్ ముందుంటుందని కాబట్టి ఇందిరా పార్క్ వద్ద ఒక రోజు రిలే నిరాహార దీక్ష చేయడానికి రాష్ట్ర కమిటీ నిర్ణయించారు. దీనికి ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందు వరుసలో ఉంటారని ఉండాలని కోరుకుంటున్నామని బముజన వర్కర్స్ యూనియన్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## అధిక పత్తి దిగుబడిపై అవగాహన

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

రత్నగిరిలో పత్తి రైతుల అధిక దిగుబడిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కెవికె సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పత్తి పూత దశలో గులాబీ రంగు పురుగు వలన కలిగే నష్టంపై అవగాహన కల్పిస్తూ గులాబీ రంగు పురుగుల వలన కలిగే నష్టంపై అవగాహన కల్పిస్తూ గులాబీ రంగు పురుగుల నివారించేందుకు పెస్టిసైడ్స్ వాడిన రైతులకు అధికపెట్టుబడి పెట్టాల్సి వస్తుందని, అధికంగా పెస్టిసైడ్స్ వాడిన వాతావరణ కాలుష్యం సంభవిస్తుందని అన్నారు. గులాబీ పురుగులను ఉధృతం ఎక్కువ స్థాయిలో ఉన్నట్టయితే లింగార్శక బుట్టలను వాడినప్పుడు గులాబీ రంగు పురుగులు లింగార్షక బుట్టలను వాడినప్పుడు ఎనిమిది నుంచి పది గలిగిన గులాబీ పురుగులు బుట్టలోపడినట్లయితే పెస్టిసైడ్స్ తగ్గించవచ్చునిన గులాబీ పురుగుల ఉదృతం ఎక్కువైనట్టయితే పెస్టిసైడ్స్‌ను స్ప్రే ద్వారా వంటపై చలినప్పుడు నివారించవచ్చని అన్నారు. అధిక దిగుబడి కోసం ఎండాకాలంలో దుక్కులు లోతులో చేసుకోవాలని పంట మార్పిడి తప్పనిసరి అని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఉచితంగా లింగాకర్షణ బుట్టలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది రామారావు, రమేష్, సాయికిరణ్, తిరుపతి, శ్రీనివాస్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనకు పట్టం కట్టిన ఓటర్లు

**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి**

పరకాల, జూన్ 7, ప్రభాతవార్త

ఆరు గ్యారంటీలకు, కాంగ్రెస్ ప్రజపాలనకు లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపీ కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తల శ్రమఫలితమే ఎంపి కడియం కావ్య విజయమన్నారు. ఎవరు ఎన్ని జిమ్ముక్కులు చేసినా ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారని తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరింత దూకుడుతో ముందుకు పోతుందని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి నాయకత్వంలో పార్టీని సంస్థాగతంగా మారింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం వంద రోజుల పాలనలో 30వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం, 500రూపాయలకే గ్యాస్ సిలిండెర్ ఇవ్వడం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇలా పేదల కోసం ఎన్నో సంక్షేమ పతలకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. వరంగల్‌లో కాంగ్రెస్‌ను ఆదరించి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పావుశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు జాఫర్‌రిజ్వి, దుబాసి వెంకటస్వామి, చందుపట్ల రాజిరెడ్డి, దార్న వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఓటు వేసి భారీ మెజార్టీని ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## -ఎంపి డా.కడియం కావ్య

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, నా గెలు కోసం కష్టపడి పని చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాపై నమ్మకంతో ఓటు వేసిన భారీ మెజారిటీతో గెలిపించిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంపి డా.కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, మాజీ డిప్యూటి సీఎం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలన్నింటిని నేరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ముఖ్యంగా వరంగల్ నగర మాస్టర్ ప్లాన్ అమలు, ఔటర్



రింగ్‌రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, కాజీపేట రైల్వే జంక్షన్‌ను డివిజన్‌గా ఏర్పాటు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ హైదరాబాద్, భూపాలపల్లి, నేషనల్ హైవేను ఇండస్ట్రీయల్ కారిడార్‌గా అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రెండు పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించిన వరంగల్ జిల్లా ప్రజలు లౌకికవాదానికి కట్టుబడి ఉన్నారన్నారు. వరంగల్ జిల్లా ప్రజలు ఎల్లప్పుడు అన్ని మతాలకు మద్దతు ఇస్తూ సమ ప్రాధాన్యత కల్పించడం గొప్ప విషయమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రకృతి వనరులు పుష్కళంగా ఉన్నాయని బొగ్గు గనులు, సారవంతమైన నేలలు, అటవీ సంపద, గోదావరి నది వంటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ జిల్లా అభివృద్ధికి పాటుపడుతానన్నారు. వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకుల కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు అందరితో కలిసి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్తామన్నారు. మతత్వ విధానాలు అవలంభిస్తున్న బిజెపి పార్టీ జాతీయ స్థాయిలో తక్కువ సీట్లు వచ్చాయని, లౌకి వాదానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీకి సీట్లు పెరిగాయని అంటే దేశ ప్రజలు మోడి ప్రభుత్వాన్ని వ్యతిరేకించారన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరిచారనే విషయం స్పష్టంగా అర్ధం అవుతుందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో భారతదేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం, ప్రజా సమస్యలను పరిష్కరించుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి, జరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, మాజీ డిప్యూటి సీఎం, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో వరంగల్ ప్రజల గొంతుకనై నిలుస్తా

## -భారీ మెజార్టీతో గెలిపించిన సీపీఐకి ధన్యవాదాలు
## -సీపీఐ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపీ కడియం కావ్య

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

పార్లమెంటులో వరంగల్ ప్రజల గొంతుకనై నిలుస్తానని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. వ్రుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయాన్ని ఎంపీగా గెలిచిన కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులను కలిసి ఎన్నికలలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో తనను భారీ మెజార్టీతో సీపీఐ శ్రేణులు



గెలిపించారని అన్నారు. తనను సొంత పార్టీ అభ్యర్థిగా భావించి సిపిఐ కార్యకర్తలు భారీ మెజార్టీతో గెలిపించినందుకు వారికి ధన్య వాదాతలు తెలిపారు. పార్లమెంట్‌లో ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా జిల్లాలో పేదలు గుడిసెవాసులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాలు అందించేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్ల మెంట్ ఎన్నికలలో బిజెపిని మట్టికరిపించేందుకు సిపిఐ కార్యకర్తలు గట్టి కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ గెలుపులో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయసారథి, నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర నాయకులు, టి.వెంకట్రాములు, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, పి.సుగుణమ్మ, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు, ఎస్‌కే. బాషుమియా, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# అవసాన దశలో కాలేయం!

## -మార్పిడికి రూ.30లక్షలు
## -ఆదుకోండని ఆటో డ్రైవర్ కుటుంబం
## -కూలి చేస్తేనే కూడు!
## -మమ్మల్ని అనాధల్ని చేయకండి: కూతూళ్ళు

పరకాల-ప్రభాతవార్త:

ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే జీవితం అతనిది. అలాంటిది దైవం పాలిట కనికరం చూపించలేదు. ఆరు నెలల క్రితం



అనారోగ్యానికి గురైనాడు. తొలుత ఎంజీఎం ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. చివరికి ఆ సామాన్య జీవికి లివర్(కాలేయం) అవసాన దశకు చేరుకుందని తేల్చారు. చికిత్స కోసం కాలేయ మార్పిడికి గాను రూ.30లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. ఇది హన్మకొండ జిల్లా పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన దేవరకొండ రాజశేఖర్ చారీ దీన గాధ. అతనికి భార్య కల్పన, ఇద్దరు కుమార్తెలు శ్రీజ, శ్రీవాణి ఉన్నారు. రాజశేఖర్ అనారోగ్యానికి గురి అయినప్పటి నుంచి కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకోవడమే గగనమైపోయింది. అలాంటిది తన భర్తకు ఖరీదైన వైద్యం చేయించే ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబం అది. ఎదుగుతున్న ఇద్దరు కూతుళ్లను చూసి కన్నీరు పెడుతోంది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని అభ్యర్థిస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా వైద్యానికి సహకరించి ఆదుకోవాలని వేడుకుంటోంది.

**మమ్మల్ని అనాధల్ని చేయకండి: కూతుళ్లు**

నాన్న రాజశేఖర్‌కు వైద్యం కోసం సహకారం అందించి ఆదుకోవాలని తమను అనాధల్ని చేయవద్దని అతని కూతుళ్లు శ్రీజ, శ్రీవాణి వేడుకుంటున్నారు. దాతలు సహకరించి అపన్న హస్తం అందించి మా నాన్నను కాపాడండని కన్నీళ్లు పెడుతున్నారు. ముఖ్యమంత్రి జర ఆదుకోరు ! హనీ గ్రామస్తులు కోరుతున్నారు.




# సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక ప్రకటించాలి

## -ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

ప్రభాతవార్త-బాలసముద్రం:



రైతాంగ సమస్యల పరిష్కారానికి సమగ్ర వ్యవసాయ పంటల రుణ ప్రణాళికలను తక్షణమే ప్రకటించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వసుకుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమై రైతులు విత్తనాలు విత్తడానికి సిద్ధమైన ఇంతవరకు వ్యవసాయశాఖని రాష్ట్ర ప్రభుత్వంగానీ సమగ్రమైన అంచనాతో రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు, రుణాలు యంత్రాలు సమకూర్చకపోవడం ఆందోళన కలిగిస్తుందని మరోవైపు విత్తన కంపెనీ యజమానులు, వ్యాపారులు, దళారులు కుమ్మక్కై రైతుల విత్తన అవసరాలను అమాయకత్వాన్ని గమనించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కన్నా రెట్టింపు ధరలతో రైతులకు విత్తనాలను విక్రయిస్తున్న అధికార యంత్రాంగం నామమాత్రపు తనిఖీలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు తపాన రైతులకు అవసరమైన విత్తనాలను సరఫరా చేయడంలో దృష్టి పెట్టడం లేదన్నారు. అలాగే రైతుల భూముల భూసార పరీక్షలు నిర్వహించి ఏ పంటలు వేయాలో రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ కనీస శ్రద్ధ కనమరచకపోవడం సరైదని కాదన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి దశల వారిగా ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాలని రైతంగానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య, కుసుంబ బాబురావు, మహమ్మద్ ఇస్మాయిల్, మోహన్, మానయ్య, వెంకటయ్య, కిషన్, కొమురయ్య తదితరులతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు అరికట్టాలని డీఈవోకి టిఎస్‌ఎఫ్ వినతి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

హన్మకొండ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులు అరికట్టాలని టిఎస్‌ఎఫ్‌టి సిటీ ప్రెసిడెంట్ నాగారం తేజా డీఈవో అబ్దుల్‌కి వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి డిఎఫ్‌ఆర్‌సిని, ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు, యాజమాన్యాలు అమలు చేయకుండా ఇష్టం వచిచనట్లు లక్షల్లో ఫీజులు తీసుకుంటూ తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తున్నారని వాపోయారు. చాలా మంది తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక విద్యార్థులను చదివించలేని స్థోమత లేక చాలా ఇబ్బంది పెడుతున్నారన్నారు. సమాజంలో ఉన్నోడికి, లేనోడికి తేడా లేకుండా అందరికి సమాన విద్యను అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణంలో ఎటువంటి టెక్స్ బుక్స్, నోట్‌బుక్స్, పెన్ను, పెన్సిల్లు, రబ్బరు తదితర చిల్లర కొట్టు దుకాణాలు, పెట్టకుండా డీఈవో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. టీఎస్‌ఎఫ్ సిటీ జనరల్ సెక్రటరి వరికుప్పల సాంబరాజు, సెక్రటరీ అంబాల హరికుమార్, కార్యదర్శులు, బన్ని తదితరులు పాల్గొన్నారు.



# ఆ పాఠశాల, విద్యార్థులకు ఒక ఆనంద నిలయం

**బంజరు పిల్లలకు బ్రతుకునిస్తున్న టీచర్లు**

**ప్రధానోపాధ్యాయుడి కృషి అభినందనీయం**

**బడికి వస్తేనే పిల్లల బ్రతుకులు మారుతాయి**

**పాఠశాలకు దాతల సహాయం మరువ లేనిది**

**బంజరు పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల**

**ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి**

ములుగు, ప్రభాతవార్త :

అదొక పాఠశాలే కాదు.., డిజిటల్ క్లాసులకు వేదిక.., విద్యార్థులకు ఒక ఆనందనిలయం.., ప్రతి రోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విద్యార్థులు.., వారికి మంచి క్రమశిక్షణను నేర్పే ఉపాధ్యాయులు.., ఇంట్లో నుండి అర్థాకలితో వచ్చే కొంత మంది నిరుపేద విద్యార్థులు.., నిరుపేద గ్రామమైన బంజరుపల్లిలో విద్యార్థుల తలరాత మార్చాలనుకునే నిబద్ధత కలిగిన ప్రధానోపాధ్యాయులు.., వెరసి ఆయనెవరో కాదు చిన్న గుంటూరు పల్లి గ్రామానికి చెందిన సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి. బ్రతుకు జీవితాలు



మార్చి మంచి భవిష్యత్తును ఇచ్చే బంజరుపల్లి ప్రాథమిక పాఠశాలపై బడిబాట కార్యక్రమం పురస్కరించుకొని ఈ వారం ప్రభాతవార్త ప్రత్యేక కథనం.., వివరాలలోకి వెళితే, ములుగు జిల్లా ములుగు మండలంలోని బంజరుపల్లి గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను నమోదు చేసేందుకు శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గత కొన్నేళ్ల క్రితం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి తలరాతలు మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసింది. గతంలో ఈ గ్రామంలో జంగాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉండేది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రామపంచాయతీగా మార్చింది. ఈ ఊరిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి ఎంతో నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్నారు. బంజరుపల్లి గ్రామం నుండి ప్రైవేటు పాఠశాలకు ఏ ఒక్క విద్యార్థి కూడా వెళ్లకుండా అందరు ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు అయి చదువుకుంటున్నారు. ప్రస్తుతం 1 నుండి 5వ తరగతి వరకు సుమారు 40 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆయనకు తోడు సహ ఉపాధ్యాయురాలు మద్రిపల్లి శ్రీలత సైతం విద్యార్థులకు వినూత్నరీతిలో బోధన చేస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వడంలో భాగస్వాములవుతున్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, గ్రామానికి చెందిన పెద్దలు అండగా ఉండటం పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకే పంపించడంలో గ్రామస్తులను చైతన్యం చేయడం వారి కృషికి అభినందనీయం. గత ఐదేళ్లుగా ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. చిన్న గ్రామమైనప్పటికీ అందరు తల్లిదండ్రులు కూలీనాలీ చేసుకునే జీవనం



సాగించే వారిని ఉపాధ్యాయులు వారికి విద్య యొక్క విలువను వివరించి వారిని చైతన్య పరిచారు. గ్రామంలోని నూటికి నూరు శాతం విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేసుకొని వారికి ప్రత్యేక శ్రద్ధతో విద్యను బోధిస్తున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలో తమ స్వంత ఖర్చులతో పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాలలోకి వెళితే.., ఒక సరస్వతి దేవాలయంలోకి వెళ్లిన ఫీలింగ్ కలుగుతుందంటే అతిశయోక్తి కాదు. బంజరుపల్లి పాఠశాలలో గత రెండేళ్ల నుండి ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో డిజిటల్ టీవీని కొనుగోలు చేసి విద్యార్థులకు డిజిటల్ పాఠాలు నేర్పుతున్నారు. అలాగే విద్యార్థులకు వర్క్ షీట్లు ఇచ్చి వర్క్ షీట్లను పాఠశాలలోనే చేయించి వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి చొరవతో దాతలను ఆశ్రయించగా, ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు సుమారు రూ. 30 వేలు విలువ చేసే పుస్తకాలను పాఠశాలలోని గ్రంథాలయానికి అందజేశారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులు కూడా అందజేసి వారి ఔదార్యం చాటుకున్నారు. ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన డిఎస్ఆర్ ట్రస్టు వారు కరోనా సమయంలో విద్యార్థులకు నోటు బుక్స్ అందజేశారు. వెంకటాపూర్ మాజీ ఎంపీపీ ఆశాడపు దేవేందర్ విద్యార్థులకు సుమారు రూ. 5 వేలు విలువ చేసే ఐడి కార్డులు అందజేశారు. గతంలో బంజరుపల్లి పాఠశాలలో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయుడు శిరుప సతీష్ కుమార్ సుమారు రూ. 5 వేలు విలువ చేసే బ్లై, బెల్టులు విద్యార్థులకు అందజేసి విద్యార్థుల పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారు. గ్రామానికి చెందిన నాయకుడు తప్పట్ల గణపతి పాఠశాల అభివృద్ధికి రూ. 10 వేలు విరాళంగా అందజేశారు. అలాగే మాజీ సర్పంచ్ కంకణాల రఘుపతి పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు గాను రూ. 5 వేలు అందజేశారు.

**రూ.3 లక్షల 10 వేలతో అభివృద్ధి పనులు...**

**ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి**



ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల స్కీములో రూ. 3 లక్షల 10 వేలు మంజూరు చేయగా పనులు పూర్తి కావచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు త్రాగునీరు వసతి, మరుగు దొడ్ల మరమ్మతులు, మైనర్ రిపేర్లు, ఎలక్ట్రిఫికేషన్ పనులు చేపట్టారు. పాఠశాలకు తరగతి గదుల కొరత ఉండటంతో మార్చి నెలలో పాఠశాలకు అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజ రాగా తరగతి గదుల కొరతను ఆమె దృష్టికి తీసుకెళ్లగా, ముందు వరండా చుట్టూ ఉన్న గోడను మరింత ఎత్తు లేపి, చుట్టూ గ్రిల్ ఏర్పాటుకు ఏఈ ప్రణీతను ఆదేశించగా పనులు కొనసాగుతున్నాయి. అలాగే పాఠశాలకు ప్రహరీ గోడ నిమిత్తం నిధులు మంజూరు చేయాలని ప్రధానోపాధ్యాయులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కోరారు. కాగా అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరైన నిధులతో చైర్ పర్సన్ నాగజ్యోతి పనులను నాణ్యతాయుతంగా త్వరితగతిన పూర్తి చేస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

## దేవరకొండ మున్సిపాలిటీలలో దొంగల బెడద

**రాత్రి, పగలు లేకుండా ఇండ్లు లూటీ**

**ఒకే రోజు 16 తులాల బంగారం, రూ. 5లక్షల 60వేల నగదు, అరకిలో వెండి చోరీ**

**భయభ్రాంతులకు గురవుతున్న స్థానికులు**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు**

**దేవరకొండ, జూన్ 07, ప్రభాతవార్త:** దేవరకొండ మున్సిపాలిటీలలో దొంగల బెడదతో ప్రజలు ప్రతి రోజూ ఆందోళనకు గురి అవుతున్నారు. మున్సిపాలిటీలో పలు వార్డుల్లో రాత్రి పగలు తేడా లేకుండా దొంగలు ప్రజల ఇండ్లను లూటీ చేస్తున్నారు. గురువారం అర్ధరాత్రి గాంధీనగర్ చెందిన కంది జగదీశ్వర్ ఇంట్లో చొరబడి 2తులాల బంగారం, అరకిలో వెండి, రూ. 60వేలు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీలోనే కొండల్‌రావు నగర్‌లో మధ్యాహ్నం పట్టపగలు పక్కపక్కనే తాళం వేసి ఉన్న రెండు ఇండ్లలో తాళం పగులగొట్టి సింగం జ్ఞానేశ్వర్ ఇంటిలో 4తులాల బంగారం రూ. 2లక్షల నగదు, నూతన గంటి రామలింగం ఇంట్లో 10తులాల బంగారం, 3లక్షల నగదు దొంగలించారు. బీరువా తాళం పగులగొట్టి బీరువాలోని వస్తువులు చిందర వందరం చేసి ఇళ్లంతా వెతుకుతున్నారు. ఒకే రోజు వరుసగా 3ఇండ్లలో చోరీ చేశారు. దీంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవు తున్నారు. పోలీసు దొంగలను మాత్రం ఇప్పటి వరకు గుర్తించకపోవడం గమనార్హం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.



ములుగు వార్త



## విద్యార్థుల నమోదే లక్ష్యంగా ఇంటింటా బడిబాట ప్రచారం

**ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి**

**గంపోనిపల్లె హెచ్.ఎం చల్ల షర్మిల**

వెంకటాపూర్, జూన్ 7, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామపంచాయతీ పరిధిలోని గంపోనిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చల్ల షర్మిలా పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. గంపోనిపల్లెతో పాటు ప్రధానంగా నల్లగుంట గ్రామంలోని ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పింపించి ఆర్థికంగా నష్టపోవద్దని ఆమె ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోరారు. నల్లగుంట నుండి గంపోని పల్లె ప్రాథమిక పాఠశాలకు వచ్చి పోవడానికి తన స్వంత ఖర్చులతో రవాణ సౌకర్యం కల్పిస్తానని ఆమె విద్యార్థులకు తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

## స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలి

**: మున్సిపల్ చైర్మన్ రాజు**

చౌటుప్పల్, జూన్ 7 ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగాలకే కాకుండా స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 14వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌ప్రెస్ కార్ వాషింగ్ సెంటర్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకుంటూ ఇతరులకు ఉపాధి కల్పించడం పట్ల ఆయన నిర్వాహకులు షేక్ మేరాజ్(మున్న), షేక్ మున్నాలను అభినందించారు. సుర్వి నర్సింహ గౌడ్, ఆవుల వినుకు, ఎండి.పాషా, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, గోవిక వినయ్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, ఆదిమూలం నందీశ్వర్ తదితరులున్నారు.

## మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

హాలియా, ప్రభాతవార్త, జూన్ 7:

నేడు శనివారం నాగార్జునసాగర్‌లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటనను విజయవంతం చేయాలని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకుందూరు వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలు పాల్గొననున్నట్లు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చదివించాలి

**- పెద్దపల్లి డీఈఓ మాధవి**

**- పిల్లల ఇండ్లకు వెళ్లి ప్రచారం**

**- ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని ఊరేగింపు,కరపత్రాల పంపిణీ**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని,పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని పెద్దపల్లి డీఈవో డి.మాధవి కోరారు. శుక్రవారం ఆమె కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ,నూనెటీ సంపత్‌యాదవ్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,ఎంపీడీవో,రామ్మోహన్‌చారి లతో కలిసి కాలినడకన ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఫ్లెక్సీలతో గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.పిల్లల తల్లిదండ్రులకు కరపత్రాలు అందిస్తూ ప్రభుత్వ విద్యా సౌకర్యాలను వివరించారు. అనంతరం ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత,అనుభవం కలిగినఅధ్యాపకుల చేత శాస్త్రీయ విద్యా విధానంలో బోధన చేయిస్తున్నామని,బడీడు కలిగిని పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని డీఈవో కోరారు. పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై మోజు వీడాలని,ఫీజుల రూపంలో చెల్లించే డబ్బును పిల్లల పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారంతా ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని,దానికి ఉదాహరణ తామేనన్నారు. అన్ని హంగులతో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి,ఉచితంగా నాణ్యమైన విద్యా సౌకర్యాలను పొందాలని పిల్లల తల్లిదండ్రుల్ని డీఈవో కోరారు. తర్వాత ఎంపీపీ,జడ్పీటీసీలు నూనేటి సంపత్‌యాదవ్,వంగల తిరుపతిరెడ్డిలు



మాట్లాడుతూ ప్రతి ఏటా కోట్లాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల్ని అందంగా,ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారని,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు చదువులో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి వాటిని బలోపేతం చేయాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎంఈవో సురేందర్ కుమార్,ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రజల సొమ్ముతో నడుస్తున్నాయని,గ్రామంలోని బడీడు పిల్లలందరినీ సమీపంలోని అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రుల్ని కోరారు. కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ స్పెషల్ ఆఫీసర్ గోవర్ధన్,గ్రామ కార్యదర్శి శ్రీకాంత్,ప్రధానోపాధ్యాయులు నరేడ్ల సునీత,ఈర్ల సమ్మయ్య, అల్లూరి రవీందర్,ఏపీఎం కనుకయ్య, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, సీ ఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు,ఐకెపి సీసీలు,వివో అధ్యక్షులు,మహిళా సంఘాల సభ్యులు,మధ్యాహ్న భోజన వర్కర్లు,విద్యార్థినీ,విద్యార్థులు,పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్థులు,పలువురు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రైవేటు పాఠశాలలు మోజులో పడి దోపిడికి గురికాకుండా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు కలిసి ఇంటింటా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్ రావు,ఎంపీపీ ఎస్ పాఠశాలలో ప్రధానోధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి,బొల్లం ప్రవీణ్,మహేందర్‌రెడ్డి,రామ్మోహన్, చంద్రమౌళి, సంతోష్,కుమార్,జ్ఞానేశ్వర్,దేవేందర్,సంతోష్‌రెడ్డి,మోహన్‌రెడ్డి,నాగభూషణం ,వెంకట్‌రెడ్డి,వేణు,కుమార్‌లతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు,మహిళా సంఘాల ఆశలు పాల్గొన్నారు.

## వయోజనుల బీసీజీ వ్యాక్సిన్ పై శిక్షణ మరియు అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వయోజనుల టిబి వ్యాక్సిన్(బీసీజీ) పై శిక్షణా కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఎంఎల్‌హెచ్ పిలు,ఏఎన్ఎమ్‌లు,ఆశాలతో పాటు,పిహెచ్‌సి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. 18 సంవత్సరాల పైబడిన వారికి,వారి యొక్క ఆరోగ్యపరంగా అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ వేసుకోవడానికి అర్హత కలిగిన వారు,స్వీయ అమోదం తెలిపిన వారికి ఈ టీకా ఇవ్వబడుతుంది. ఈ టీకా మూడు నెలల పాటు అందుబాటులో ఉంటుందని,2025 వరకు టిబి నిర్మూలనే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తద్వారా ప్రభుత్వం నిర్దేశించిన



లక్ష్యాలను చేరుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ, హెచ్‌వి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాలతో పాటు పిహెచ్‌పి వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పి.హెచ్.సి సెంటర్ పునరుద్ధరించాలి

నడికూడ మాజీ సర్పంచ్ రవిందర్‌రావు

నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండల కేంద్రంలో ప్రాథమిక చికిత్స కేంద్రం( పి.హెచ్.సి) సెంటర్ పునరుద్ధరించాలని పరకాల ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవిందర్‌రావు అన్నారు.గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణకు మండల కేంద్రంలో ప్రాథమిక సంరక్షణ కేంద్రం మంజూరు చేయడం జరిగింది.ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున పిహెచ్‌సి శంకుస్థాపన పనులు మధ్యలోనే ఆగాయని తెలిపారు.పిహెచ్‌సి సెంటర్‌ను కాంగ్రెస్ మండల నాయకులు పక్క గ్రామానికి తరలించే ప్రయత్నం చేస్తున్నారనే సమాచారం ఉందని దీనిపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చొరవ తీసుకొని మండల కేంద్రంలోనే పి.హెచ్.సి కేంద్రాన్ని పునరుద్ధరించాలని కోరారు.దీని వలన మండలలోని 14 గ్రామాల ప్రజలకు అత్యవసర సేవలు అందుతాయన్నారు.

# బిజెపి అంత్యోదయ సిద్ధాంతం ప్రకారం పని చేస్తుంది

**- బడుగు, బలహీన వర్గాల వ్యక్తులను ముఖ్యమంత్రి చేసిన ఘనత బిజెపిదే**

**- రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి తప్పక వస్తుంది**

**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ముందు వరుసలో కూర్చున్న వ్యక్తులు పొందుతున్న లబ్ధిని, చిట్ట చివరి వరుసలో కూర్చున్న వ్యక్తికి కూడా అందే విధంగా, లబ్ధి పొందాలని ధృఢమైన సంకల్పంతో బిజెపి అంత్యోదయ సిద్ధాంతం ప్రకారం పని చేస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. కాబట్టే గతంతో పోలిస్తే బిజెపికి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎక్కువ ఓట్లు వేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్‌లో, అసెంబ్లీలో ప్రధాని మోడీ పటిష్టమైన నాయకత్వాన్ని, వారి సమర్ధ పాలనను, అలాగే సుపరిపాలనను చూసి ఓట్లు వేసిన పెద్దపల్లి ప్రజానీకానికి, రైతులకు, మహిళలకు, యువకులకు, ఉద్యోగస్తులకు, ఇతర అన్ని రకాల ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాబోయే కాలంలో కూడా ఇదే విధంగా బిజెపి పార్టీకి ఓట్లు వేసి పెద్దపల్లి అసెంబ్లీలో సుపరిపాలనకు బాట వేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల వ్యక్తులను ముఖ్యమంత్రి చేసిన ఘనత బిజెపి పార్టీకే దక్కుతుందని, కాంగ్రెస్ పార్టీ 75 సంవత్సరాల పాలనలో ఎస్సీల పట్ల గానీ, బిసిల పట్ల గానీ, రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ పట్ల గానీ చేసిందేమీ లేదని అన్నారు. ప్రపంచ స్థాయిలో ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా మోడీ పాలన అందించడం చూసిన ప్రజలు బిజెపి పార్టీకి ఓట్లు వేశారిన అన్నార. ఈ పది సంవత్సరాల పాలనలో ఎలాంటి అవినీతి కుంభ కోణాలు లేకుండా



పాలన అందించిన ఘనత కూడా బిజెపిదేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి, కుంభ కోణాలు, బాంబు బ్లాస్టులు, ఎలాంటి డెవలప్‌మెంట్ లేకుండా ఉండేదని, కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఎలాంటి అవినీతి, కుంభ కోణాలు లేకుండా ప్రపంచ స్థాయిలో డెవలప్‌మెంట్ చేసిన ఘనత మోడీదేనని అన్నారు. దేశంలో ప్రపంచ స్థాయిలో మోడీకి ప్రజలలో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక ఏర్పాటువాద పార్టీలు, కుటుంబ పార్టీలు అన్ని కలిసి, అబద్ధపు ప్రచారాలు చేస్తూ మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారస్తారని, కుల రిజర్వేషన్లు రద్దు చేస్తారని అబద్ధపు ప్రచారాలు చేసి మోడీకి వ్యతిరేకంగా పోటీ చేశాయని, అలా చేస్తే 30 పైగా పార్టీలకు 230 సీట్లు రాగా, బిజెపి పార్టీకి స్వతహాగా 240 సీట్లు రావడం జరిగిందని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి తప్పక వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి పార్టీకి ఓటు వేసి ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, ఓబిసి మోర్చ రాష్ట్ర కోశాధికారి తాత రవి, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, తంగెడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, సంపత్, కారింగుల శ్రీనివాస్, కూకట్ల నాగరాజు, కోదాటి రమణా రావు, కొప్పుల మహేష్, కౌన్సెలర్ రాజం, మహంత కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, పెంజర్ల రాకేష్, గుడ్ల సతీష్, వేల్పుల రమేష్, పడాల శ్రీధర్, పిట్ట వినయ్, సోడా బాబు, పెరుక సాగర్, గదాసి సతీష , పోగుల రాజు, హరీష్ ఆవుల శ్రీనివాస్ తదితరులున్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్న రోడ్లు

## రోడ్లపై నిలుస్తున్న వర్షం నీరు
## తొలగించకపోతే బిటి రోడ్ల ధ్వంసం

ములుగు,ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోని బిటి రోడ్లపై వర్షం నీరు నిలుస్తుండటంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. బీటి రోడ్డుపై నిలిచి ఉండే నీటి కారణంగా బీటీ రోడ్లు ధ్వంసమయ్యే పరిస్థితి నెలకొంది. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీటీ రోడ్లు కొంత మంది అధికారుల నిర్లక్ష్యం, పట్టింపు లేని కారణంగా శిథిలావస్థకు చేరే పరిస్థితి నెలకొంది. జూన్ మాసంలో ఇప్పటికీ గత పదిహేను రోజుల నుండి ఓ మోస్తరు నుండి కొన్ని చోట్ల భారీ వర్షాలు సైతం కురుస్తున్నాయి. కురిసిన వర్షం నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో రోడ్డుపై నుండి వచ్చి పోయే వాహన చోదకులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. వర్షపు నీరు ఉన్న కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించబోయి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. అలాగే వాహనాలు వెళుతున్న సమయంలో వాటి వల్ల ఎగిసిపడిన నీరు రోడ్డుపైన నడిచి వెళ్లే వారిపై పడి వారి దుస్తులు చెడిపోతున్నాయి. అలాగే ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారికి



సైతం ఈ దుస్థితి ఎదురవుతుంది. ములుగు జిల్లాలో ఉన్న రోడ్ల పరిస్థితి అంతటా ఇలాగే ఉంది. ములుగు జిల్లాలోని 9 మండలాల పరిధిలో గ్యాంగ్ మెన్లు ఉండగా వారితో రోడ్లపై నిలిచి పోయిన నీటిని రోడ్డుకు ఓ ప్రక్కగా పలుగు పారలతో కాలువలు తీసి నీటిని పోయే విధంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే రోడ్లపై ఏర్పడ్డ గుంతలను సైతం పూడ్చి వేసే దిశగా మరమ్మతులు చేపట్టాలని అంటున్నారు. ఈ విషయాలపై జిల్లా స్థాయి ఆర్ అండ్ బి అధికారులు దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# నకిలీ వైద్యులపై రాష్ట్ర వైద్యమండలి తనిఖీలు

మొదటి పేజీ తరువాయి



నకిలీ వైద్యులపై రాష్ట్ర వైద్యమండలి కొరఢా ఝులిపిస్తున్నారు. మున్సిపాలిటి కేంద్రంలో జాతీయ వైద్యమండలి, రాష్ట్ర వైద్యమండలి ఆదేశాల మేరకు వైద్య టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు డాక్టర్ వేములపల్లి నరేష్ కుమార్, యాంటి క్వాకరి బృందం కొలిపాక వెంకటస్వామి, డాక్టర్ సెంకేశి శిరీష్ బృందం మరిపెడబంగ్లాలోని ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ వైద్య పరంగా ఎటు వంటి విద్యార్హత లేకుండా పేద ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకొని నకిలీ వైద్యం చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటా మన్నారు. నకిలీ వైద్యుడు కంపాటి రవిబాబు ఎటువంటి విద్యార్హత లేకుండా ఎంబి బిఎస్ వైద్యుని స్థాయిలో రవి క్లినిక్ ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్స చేస్తూ మోసం చేస్తున్నారన్నారు. అదేవిధంగా డయాగ్నోస్టిక్ సెంటర్ మందుల షాప్ నిర్వహిస్తూ ప్రజలను మోసగిస్తున్నట్లు గుర్తించామన్నారు. రామారావు క్లినిక్ వైద్యుడు ఇస్లావత్ రామారావు, బివి నాయక్ ఫస్ట్‌ఎయిడ్ సెంటర్ నిర్వహకుడు బివి నాయక్‌లు డియంఎల్‌టి ల్యాబ్ టెక్నీషియన్ చదివి ఎంబిబిఎస్ డాక్టర్ల స్థాయిలో బోర్డులు, ఫొటోలు పెట్టి ఇష్టారీతిన వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస ప్రథమ చికిత్స కేంద్రం నకిలీ వైద్యుడు ఐ.వీరన్న నాయక్ అధికమొత్తంలో స్టేరాయిడ్స్ ఇంజక్షన్‌లు ఇస్తున్నట్లు గుర్తించా మన్నారు. అధికారులను గమనించిన మరికొందరు నకిలీ వైద్యులు శంకర్, రాజు, వెంకన్నలు వారి కేంద్రాలను మూసి వెళ్లిపోయారన్నారు. వీరిపై రాష్ట్ర కౌన్సిల్‌లో పిర్యాదులు ఉన్నాయని చట్టవ్యతిరేకంగా ఆపరేషన్‌లు చేస్తున్నారని స్టేరాయిడ్ ఇంజక్షన్‌లు ఇస్తున్నారని జిల్లా అధి కారుల సహకారంతో మరోసారి వారి కేంద్రాలపై తనిఖీలు చేస్తామన్నారు. డాక్టర్ కొలిపాక వెంకటస్వామి మాట్లాడుతూ వైద్య పట్టా లేకుండా వైద్యం ఎవరు కూడా చేయరాదని పారామెడికల్ కోర్సు చేసిన వారు ప్రాథమిక చికిత్స మాత్రమే చేసి వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించాలని సూచించారు. పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకోరాదన్నారు. ప్రిస్కిప్షన్ వ్రాయ కూడదని ఇంజె క్షన్‌లు ఇవ్వడం, సెలైన్‌బాటిల్స్ పెట్టడం లాంటివి చేయ కూడదన్నారు.

# నేడు మృగశిర కార్తె

మొదటి పేజీ తరువాయి

మృగశిర కార్తె ఆరంభం కాగానే వాతావరణంలో అనేక మార్పులు వస్తాయి. ఆకాశం మబ్బులతో కూడుకొని గాలిలో తేమశాతం పెరుగుతుంది. రోహిణి కార్తె వరకు వేసవి తాపంతో అల్లాడిపోయిన ప్రజలకు మృగశిర కార్తె ఉపశమనం కలిగిస్తుంది.ఎండలు తగ్గిపోయి వర్షాలు మొదలవుతాయి.నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకి విస్తారంగా వర్షాలు కురుస్తాయి.వరకాల డివిజన్ పరిధిలో తొలకరి వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు.ఇప్పటికే విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు పొలాల్లో వేయనున్నారు.మృగశిర కార్తెలో వ్యవసాయ పనులు ప్రారంభిస్తే సాగు చేసిన పంటలు తెగుళ్ళు, చీడపీడల బారినపడకుండా అధిక దిగుబడి వస్తుందని వారి నమ్మకం.

**వంటకాల ప్రత్యేకం...**

మృగశిర కార్తె ప్రారంభం రోజు వండే వంటకాలకు ప్రత్యేకత ఉంటుంది.కురిసే తొలకరి వర్షాలతో వాతావరణం చల్లబడి శరీరంలోని ఉష్ణోగ్రత తగ్గుతుంది.దీంతో వేడి ఉండడానికి చేపలను తింటారు.మృగశిర కార్తె చేపలు తినడం అనాదిగా వస్తున్నది.దీంతో గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా వర్షాలు మొదలు కానున్న నేపథ్యంలో పలు వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.ఈ సీజన్‌లో చాలా మందికి జీర్ణశక్తితో పాటు రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంటుంది.జ్వరం, దగ్గు, ఇతర వ్యాధుల బారిన పడుతుంటారు.ఇలాంటి వాటి నుంచి గట్టెక్కాలంటే చేపలు తినాల్సిందే.దీంతోపాటు కొన్ని ప్రాంతాల్లో ప్రజలు బెల్లంలో ఇంగువ కలుపుకొని తింటారు.ఇది శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి వానకాలంలో సోకే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం.మామిడి పండ్ల రసంతో పాటు అట్లు వేసుకొని తింటారు.మృగశిర కార్తె(మిరుగు) వచ్చిందంటే సకల జనులకు ఊరట కలుగుతుంది.వర్షాలకు నాంది పలికే మృగశిర కార్తె శనివారం నుంచి ప్రారంభం కానుంది.ఎండలతో సతమతమవుతున్న సర్వ కోటి జీవులకు ఈ కార్తె ఉపశమనం కలిగిస్తుంది.రుతుపవనాల ఆగమనంతో కార్తె ప్రారంభాన్ని రైతులు ఏరువాక సాగే కాలమని చెబుతారు.రైతులు దుక్కులు దున్ని వానాకాలం పంటల సాగుకు సిద్ధమయ్యారు.మృగశిర కార్తెను పురస్కరించుకొని మార్కెట్లన్నీ చేపలతో కళకళలాడుతున్నాయి.

## లారీ యజమానుల సమస్యల పరిష్కారంకు కృషి

భూపాలపల్లి, ప్రభాతవార్త



లారీ యజమానుల సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని ది కాకతీయఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మాట్లా డుతూ లారీ యజమానులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వెన్నంటి ఉండి కాపాడుకుంటామని, లారీల మీద ఆధారపడి వందలాది మంది జీవనం సాగిస్తున్నందున వారి సంక్షేమం కోసం సహకరిస్తామని వెల్ల డించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు మేకల చంద్ర య్య, ఉపాధ్యక్షులు కొటం సురేందర్, ప్రధాన కార్యదర్శి ఎండి అన్వర్ పాష, సహాయ కార్యదర్శి రమేష్, కోశాధికారి తిరుపతిరావు పలువురు లారీ ఓనర్స్, కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడియాక్టు నమోదు చేస్తాం

**-డిఎస్పీ ఎన్.తిరుపతిరావు**

మహబూబాబాద్ నైరూసెంటర్,



రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై పీడీయాక్టు నమోదు చేస్తామని మహబూబాబాద్ డిఎస్పి ఎన్.తిరుపతిరావు హెచ్చరించారు. శుక్ర వారం ఎడిఎ లక్ష్మీనారాయణతో కలిసి పట్టణంలోని విత్తన దుకా ణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించే సమయంలో కచ్చితంగా బిల్లులు ఇవ్వాలన్నారు. విక్రయించిన ప్రతి విత్తన ప్యాకెట్‌ను సేల్స్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. రైతులు దళారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. వారికి ఇచ్చిన బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచు కోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో సిఐ దేవేందర్, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## రోడ్డుపై చెట్టు విరిగిపడి అంతరాయం

ఇనుగుర్తి, ప్రభాతవార్త



మండల కేంద్రం నుండి చిన్నముప్పారం వెళ్ళే దారిలో గురువారం వీచిన ఈదురు గాలులతో కురిసిన వర్షానికి రొడ్డుపై చెట్టు విరిగిపడటంతో వాహన దారులకు తీవ్ర అంత రాయం కలిగింది. విషయం తెలుసుకుని అధికారులు స్పందించడంతో ప్రజలకు ఇబ్బందులు తొలగాయి.

## రెండో ఫేస్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

నర్సంపేట, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్, తెలంగాణ) ద్వారా డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ ప్రక్రియలో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపు జరిగింది. మొదటి విడుత సీట్ల కేటాయింపులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటకు మంచి స్థాయిలో అడ్మీషన్లు వచ్చాయని కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా స్థాయి దోస్త్ లైన్ సెంటర్ చైర్మన్ డాక్టర్ డా.మల్లం నవీన్ సంతోషం వ్యక్తం చేశారు. కళాశాలలో సీట్లు పొందిన విద్యార్థిని విద్యార్థులకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని సూచించారు. తమ కళాశాల సిబ్బంది అందరు కలిసి ప్రణాళిక బద్ధంగా చేసిన విస్తృత ప్రచారం వలన తమ కళాశాలలో మొదటి విడతలో మంచి స్థాయి సీట్లు నిండాయని తెలిపారు. నర్సంపేట, చుట్టు పక్కల ప్రతి ఊరిలో కళాశాల అటానమస్ హోదా యొక్క ప్రయోజనాలు, కళాశాలలో అందుబాటులో ఉన్న వివిధ సదు పాయాల గురించి ప్రతి విద్యార్థికి సమాచారం అందే విధంగా ప్రచారం చేశామని తెలిపారు దోస్త్ రెండో ఫేస్ అడ్మీషన్ ప్రక్రియ ప్రారంభం దోస్త్ మొదటి ఫేస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని వారు రిజిస్ట్రేషన్ చేసుకొని సీటు పొందని వారు దోస్త్ రెండో ఫేస్ అడ్మీషన్ సదుపాయాన్ని వినియో గించుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. 06-06-2024 నుండి 13-06-2024 వరకు రిజిస్ట్రేషన్ చేసుకవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ కన్వీనర్ డా.ఏ.శ్రీనాథ్ కోఆర్డినేటర్ డా.వీ.పూర్ణచందర్‌తో పాటు కళాశాల సిబ్బంది ఉన్నారు.



# గ్రూప్-I పరీక్ష నిర్వహణ నిబంధనలు పకడ్బందీగా అమలుచేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గ్రూప్-1 పరీక్ష నిర్వహణను పక్కాగా నిర్వహించాలని, నిబంధనలను పకడ్బందీగా అమలుచేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు, ఐడెండిఫికేషన్ ఆఫీసర్స్, బయోమెట్రిక్ ఆఫీసర్లకు గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ రామరాజు శిక్షకులతో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ టీజీపీఎస్సీ ద్వారా జిల్లాలో ఈనెల 9వ తేదీ ఆదివారం నిర్వహించబడుతున్న గ్రూప్-1 పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్నివసతులు కల్పించాలని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్లు సీసీకెమెరాల పర్యవేక్షణలో పరీక్ష నిర్వహణను చేపట్టాలన్నారు. ఒక గదిలో 24మంది పరీక్ష రాసేందుకు నిబంధన ఉన్నందున కేంద్రాలలో ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఆడ, మగ అభ్యర్థులకు విడివిడిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఒకరోజులో 3నుంచి ఐదు పరీక్షా కేంద్రాలు తనిఖీ చేయవచ్చునని, ఆ విధంగా యాక్షన్‌ప్లాన్ రూపొందించుకోవా లన్నారు. ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు ఐడీ కార్డులతో విద్యార్థుల హాల్‌టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని, పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్ప మరెవ్వరికీ మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు కొన్ని సూచనలు, జాగ్రత్తలు పాటించాలని తెలియచేస్తూ 14పరీక్షా కేంద్రాలలో 3,697మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్‌లో అనుమానాలను నివృత్తి పరిచేందుకు హెల్ప్‌లైన్ 9866011608నంబర్ అందుబాటులో ఉంటుందని, ఫోన్‌చేసి సంప్రదించవచ్చునన్నారు. హాల్ టికెట్‌ను టీజీపీఎస్సీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని, హాల్‌టికెట్‌ను ఏ4సైజ్ పేపర్‌లో ప్రింట్ తీసుకోవాలని తెలిపారు. హాల్‌టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్‌పోర్టు సైజ్ ఫోటోను అతికించాలని, అభ్యర్థులు పరీక్ష హాలుకు హాల్‌టికెట్‌తోపాటు ప్రభుత్వ గుర్తింపు కార్డులైన ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్, పాన్‌కార్డ్, ఓటరు ఐడీకార్డు ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటితోపాటు బ్లూ/ బ్లాక్ బాల్‌పాయింట్ పెన్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని, ఒకవేళ హాల్‌టికెట్‌లో ఫోటో సరిగా ముద్రణ



కాకపోయినా లేదా కనిపిం చకపోయినట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా అభ్యర్థి చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధ్రువీకరించబడిన మూడు పాస్టపోర్టు సైజు ఫోటోలను అండర్‌టేకింగ్ ఫామ్ టీజీ.పీఎస్సి వెబ్‌సైట్‌లో ఉన్న ఫార్మాట్‌తో పాటుగా తీసుకరావాలన్నారు. ఫోటోలు, అండర్‌టేకింగ్ ఫామ్‌ను పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమ తించబడుతారని, లేనట్లయితే అభ్యర్థి పరీక్షహాల్‌లోకి అనుమ తించబడరని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయం నుంచి పరీక్ష పూర్తయ్యేవరకు పరీక్ష హాల్ నుంచి బయటకు వెళ్లేందుకు అనుమతించబడరని, పరీక్ష హాలును వదిలి వెళ్లే ముందు అభ్యర్థి ఓఎంఆర్ ఆన్సర్ షీట్‌ను ఇన్విజిలేటర్‌కు అందచే యాలన్నారు. బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్‌ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాల్‌నుంచి బయటకు అనుమతించబడరని, అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్‌ను ఇవ్వకపోతే వారి ఓఎంఆర్ ఆన్సర్‌షీట్ మూల్యాంకణం చేయబడదని తెలిపారు. చేతులకు మెహంది, టాటూలతో పరీక్షకు వెళ్లకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపోవచ్చునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు షూస్, సాక్స్ ధరించరాదని, కేవలం చెప్పులు మాత్రమే ధరించాలని, పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశించడానికి ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10గంటల తరువాత పరీక్ష హాలులోనికి అనుమ తించబడరని, పరీక్ష కేంద్రం మెయిన్‌గేట్ మూసివేయబడుతుందన్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీరుసౌకర్యం, వైద్యశిబిరం వంటివి ఏర్పాట్లు చేయించా లని అధికారులకు సూచించారు. పరీక్షరాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం సమయాన్ని తెలిపేందుకు ప్రతీ అరగంటకు హెచ్చరిక బెల్ మోగించబడుతుందని అభ్యర్థులు గమనించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీఏ పీడీ ముగులప్ప, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### - విద్యార్థులకు అందుబాటులోకి పాఠ్య నోటుపుస్తకాలు
### - పుస్తకాల పంపిణీ కేంద్రం పరిశీలించిన డీఈవో

జనగామ టౌన్, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని వీవర్‌నకాలనీలో గల ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కుల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి కె.రాము సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా డీఈవో రాము మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాలకు, పాఠశాలలకు పంపిణీ అయిన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కుల వివరాలను ఎన్టీబుక్స్ మేనేజర్ సంపత్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే త్వరితగతిన పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు పాఠశాలలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 2,29,630పాఠ్యపుస్తకాలు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. అందుకు గాను ఇప్పటివరకు 2,03,300పాఠ్యపుస్తకాలు జిల్లాకు వచ్చా యని, ఇంకా 26,330పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉందన్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన పాఠ్యపుస్తకాలలో ఇప్పటివరకు మండలకేంద్రాల వరకు 1,27,581 పాఠ్యపుస్తకాలు, అదేవిధంగా పాఠశాలల వరకు 75,268 పాఠ్యపుస్తకాలు చేర వేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యా ర్థులందరికి సరిపడా నోట్ పుస్తకాలు అందుబాటులో



ఉన్నా యన్నారు. అవసరమైన 2,02,653 నోట్‌పుస్తకాలు జిల్లా కేంద్రా నికి వచ్చాయని, మండలకేంద్రం, పాఠశాలలకు 2,02,653 నోట్‌పుస్తకాలను సరఫరా చేస్తున్నట్లు వివరించారు. పాఠశాలల పునః ప్రారంభం కాగానే విద్యార్థులందరికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు అవసరమైన తరగతులకు వర్క్‌నోట్ బుక్కులు కూడా ఇవ్వ నున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పిం చాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం వీవర్స్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద నిర్వహించిన పనులను ఆయన పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ చంద్రభాను, ఏసీజీఈ రవికుమార్, నోడల్ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

తొర్రూరు,జూన్ 07,ప్రభాతవార్త

స్థానిక లైన్స్ భవన్‌లో రెడ్డి సంక్షేమ పరివార సేవా సొసైటీ 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక లైన్స్ భవన్‌లో బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి బాడిచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షులుగా ముద్దం విక్రమ్‌రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి కోశాధికారిగా వెన్నం రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు కొండం నరసి ంహా రెడ్డి వల్లపు రెడ్డి సుధీర్ రెడ్డి సహాయ కార్యదర్శులుగా తీగల ఉపేందర్‌రెడ్డి, కొత్త చంద్రశేఖర్ రెడ్డి సమాయ కోశాధికారిగా రావుల అనిల్ రెడ్డి సొంటిరెడ్డి భాస్కర్ రెడ్డిలను ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ 12 సంవత్సరాలుగా అనేక సహాయ కార్యక్రమాలు చేస్తూ పేద రెడ్డి రైతులకు టార్ పాలిన్స్ పవర్ స్ప్రేయర్లు ప్రమాదంలో చని పోయిన వారికి ఆర్థిక సహాయం పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ లాంటివి చాలా గొప్ప విషయం అన్నారు. ఈ సంద



ర్భంగా ప్రభుత్వం తరపున నా తరపున ఏమైనా అవస రముంటే తప్పనిసరి సహాయం చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కాందాడి అచ్చిరెడ్డి ముద్దం మహబూబ్ రెడ్డి, సూరం ఉపేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, హనుమాన్లు దేవేందర్ రెడ్డి, ఎక్కటి నాగిరెడ్డి, మరియాల నరేందర్ రెడ్డి, రఘునాథరెడ్డి, మిరయాల సతీష్‌రెడ్డి, కాల్సాని సంపత్ రెడ్డి, వెంకటరెడ్డి, వినోద్ రెడ్డి, పల్ల వేణుమాధవ్ రెడ్డి, కొండం అశోక్ రెడ్డి, ముద్దం వీరారెడ్డి, కాల్సని అశోక్ రెడ్డి, కాందాడి అశోక్ రెడ్డి, కేతిరెడ్డి, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య

### ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్

నడికూడ,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య ఉంటుందని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ పేర్కొన్నారు. చర్లపల్లి గ్రామంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో హైండ్‌మైక్‌తో ఇంటి ంటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలియజేస్తూ విద్యార్థుల అడ్మిషన్‌లను నమోదు చేయడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య ఉంటుందని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్తులపై పెట్టే ఖర్చును పొదుపు చేసినట్లయితే అది వారి ఉన్నత చదువులకు ఉపయోగపడుతుందని తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అంగన్వాడి టీచర్లు లక్ష్మి, సంధ్య, సరిత, మంజుల విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లాలో అందుబాటులో అన్నిరకాల పంటల విత్తనాలు

### - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్

జనగామ టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :



జిల్లాలో అన్నిరకాల పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వానాకాలం సీజన్‌కు గాను మొత్తం 3.25లక్షల పత్తిప్యాకెట్లు అవసరం అవుతాయని అంచనా వేయగా ఇప్పటికే వివిధ రకాల ప్యాకెట్లు మూడు లక్షల వరకు అందుబాటులోకి రాగా, దాదాపు 1.25లక్షల ప్యాకెట్లను రైతులు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 1.75లక్షల ప్యాకెట్లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా వరీ, కందులు, మొక్కజొన్నలు, ఇతర అన్నిరకాల పంటల విత్తనాలు రైతులకు సరిపోను అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎరువులు కూడా యూరియా 20,700మెట్రిక్ టన్నులు, డీఏపీ 1,350మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5,400మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## నేడు లోక్ అదాలత్

వరంగల్ క్రైం, ప్రభాతవార్త :

జాతీయ లోక్‌అదాలత్ ఆదేశాల మేరకు శనివారం వరంగల్, హనుమకొండ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లాల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్లు బీవీ.నిర్మలా గతాంబ, సీహెచ్. రమేష్‌బాబులు లోక్ అదాలత్‌ను ప్రారంభిస్తారు. కక్షిదారులు ఉభయుల అంగీకారంతో తమ కేసులను లోక్ అదాలత్‌లో రాజీచేసుకోవచ్చునని తెలిపారు. వివరాలకు సంబంధిత కోర్టులో సంప్రదించవచ్చని చెప్పారు.

# రీచార్జ్ చేసుడే... కానీ రింగుల సప్పుడు లేదు..!

- సిగ్నల్ రాదు... హలో లేదు..!!
- టవర్ వేశారు..
సిగ్నల్స్ మరిచారు
- నాలుగు గ్రామాల్లో
సెల్‌ఫోన్‌వాడుకసేవలు లేవు
- ఎమ్మెల్యే చొరవచూపాలని
గ్రామస్తుల వేడుకోలు



రఘునాథపల్లి, జూన్ 7 ప్రభాతవార్త :
ఆ గ్రామాలకు లేక లేక టవరేశారు... కానీ వేసినవారు సిగ్నల్స్ మరిచారేమో.. ప్రజలు రీచార్జ్ చేస్తున్నా మా సెల్‌పోన్లల్లో రింగుల సప్పుడు మాత్రం లేకపోయిందని ప్రజలు వాపోతున్నారు. సెల్‌ఫోన్ వాడుకల్లో లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని ఎమ్మెల్యే చొరవ చూపించాలని గ్రామస్తులు వేడుకుంటున్న సంఘటన రఘునాథపల్లి మండలంలో నెలకొంది.... సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం, కుసుంబాయి తండా, జాఫర్‌గూడెం, కుర్చపల్లి, రామన్నగూడెం గ్రామాలలో గతంలో నుంచి మండలానికి మారుమూల గ్రామాలుగా పిలువబడే ఈ నాలుగు గ్రామాలలో సెల్‌ఫోన్లు మొదలైనప్పటి నుంచి సిగ్నల్స్ సరిగా రాకపోవడంతో సెల్‌వాడకాలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు ఎన్నో ఏండ్ల నుంచి ఆ గ్రామాల పరిస్థితి అట్లనే ఉంది. నాలుగు గ్రామాలకు ఎలాంటి నెట్వర్క్ సిగ్నల్స్ రావడం లేదని, సెల్‌ఫోన్లు వాడకదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తాబేలు నడక నడిచినట్లు నెమ్మది నెమ్మదిగా సంవత్సరాల తరబడి నిర్మించినప్పటికీ సిగ్నల్స్ పాయింట్ ఏర్పాటు చేయక వినియోగంలోకి రాలేదు. ఎన్నిసార్లు నెట్వర్క్ యమాజమాన్యానికి విన్నివించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. సెల్‌ఫోన్లో రీచార్జ్ చేసుకోవడమే గానీ రింగిల సప్పుడు మాత్రం లేవని ఒకవేళ రింగ్ అయినప్పటికీ నెట్వర్క్ రాకపోవడంతో దాబాలపైకి ఎక్కడం లేకపోతే ఊరికి కిలోమీటరు దూరంపోయి ఎత్తయిన ప్రదేశాలలో నిలబడడం అప్పటికీ సిగ్నల్స్ రాక హలో హలో అంటూ నెత్తిగోక్కోవడం.. జుట్టు పీక్కోవడం తప్ప చేసేదేమీ లేదని వాపోతున్నారు. అక్కడి ప్రజలు విద్యార్థులు సమాచారాలు అందక విద్యా పరంగా గానీ, వైద్యపరంగా గానీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి దౌర్భాగ్యంతో కొంతమంది విద్యార్థులు స్వగ్రామాలకు వెళ్లాలంటేనే మక్కువ చూపడం లేదని, అక్కడ ఉండే తల్లిదండ్రులకు పిల్లల బాగోగులు తెలియడంలేదని, ఇటువైపు ఎవరైనా బంధువులు రావాలంటే కూడా ఇంత ఆధునిక యుగంలో కూడా ప్రపంచంలోకూడా మీకు ఇంత అజ్ఞాతంలో ఉంటున్నారని ప్రశ్నిస్తున్నారని, మా బాధ ఎవరూ పట్టించుకుంటారని, ఇప్పటికైనా స్పందించి మా నాలుగు గ్రామాలకు నిర్మించబడిన నెట్వర్క్ టవర్‌కు సిగ్నల్స్ ఏర్పాటు చేయించి ఈ గ్రామాల ప్రజల హలో హలో సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులను ప్రజలు వేడుకుంటున్నారు. ఈవిషయమై ఎన్నో ఏళ్లనుంచి ఎందరో రాజకీయ పెద్దలను కలిసినప్పటికీ ప్రైవేటు సెల్‌ఫోన్ సిగ్నల్ టవర్ నిర్మించి సిగ్నల్స్ పెట్టక గాలికి వదిలేసారని, ఈ సెల్‌ఫోన్ టవర్ సమస్యతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇప్పటికైనా రఘునాథపల్లి ప్రైవేటు టెలిఫోన్ ఆపరేటర్ యాజమాననయంతో మాట్లాడి మా హలో హలో సమస్య నుంచి విముక్తి పొందే విధంగా మార్గం చూపి నెట్వర్క్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ఛలో హైదరాబాద్ ధర్నాను విజయవంతం చేయాలి

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త
హైదరాబాద్‌లో జూన్ 10 సోమవారం రోజున నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై హమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షులు కొత్తగట్టు నర్సింగం అన్నారు. శుక్రవారం ఉదయం సివిల్ సప్లేస్ హమాలీ గోదాం ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ కార్మికులంతా ఏకమై హక్కుల సాధన కోసం తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాయరాకుల సతీష్, కే.మల్లయ్య, ఎం.మహేందర్, ఎం.రవి, ఐలయ్య, జీ. కుమారస్వామి, టీ.రామన్న, కిషన్ పాల్గొన్నారు.




# మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలి

-ప్రాథమిక పాఠశాలల్లో ప్రతీ
తరగతికి ఒక టీచర్‌ను
కేటాయించాలి
- పలు డిమాండ్‌లతో అదనపు
కలెక్టర్‌కు టీపీటీఎఫ్ వినతి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జనగామ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ జిల్లాలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ కారణాలతో జిల్లాలో 58పాఠశాలలు మూసివేశారని, విద్యాహక్కు చట్టం-2009ప్రకారం 6నుంచి 14సంవత్సరాల బాలబాలికలకు పాఠశాల అందుబాటులో ఉండాలని అందుకోసం మూతబడిన అన్ని పాఠశాలలను తెరిపించాలని డిమాండ్‌చేశారు. విద్యార్థులందరికి నాణ్యమైన, సమానమైన విద్యను అందించడం కోసం ప్రాథహిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించకపోవడం, ప్రతీ తరగతికి ఒక గదిలేకపోవడం, ఒకరిద్దరు టీచర్లే ఐదు తరగతులను బోధించే దుస్థితి ఉండడం, కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, ఉద్యోగ విరమణ వల్ల ఖాళీ అయిన స్థానాలను వెంటనే భర్తీచేయకపోవడం, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు అప్పగించడం తదితర ప్రభుత్వ అస్తవ్యస్థ విధానాల ఫలితంగానే సమాజం ప్రభుత్వ బడులకు దూరంగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వ విద్యావిధానాల లోపభూయిష్ట ఫలితంగానే బడి ఈడు పిల్లలు గ్రామంలో ఉన్నప్పటికీ పాఠశాలలు మూసివేతకు గురయ్యాయని వాపోయారు. ముఖ్యమంత్రి మూసివేయబడిన పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నా మన్నారు. దానికి తగిన సమాజ ఆమోద కార్యాచరణ రూపొందించాలని విద్యా విధానాల్లో మార్పు తీసుకరావడానికి తల్లిదండ్రులకు ప్రభుత్వం హామీ పడాలని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మయ్య, ఎన్ఎన్.రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, పధోన్నతుల ప్రక్రియ తక్షణమే ప్రారంభించాలని, ప్రతీ పాఠశాలకు ఒక సర్వీస్ పర్సన్‌ను నియమించి పాఠశాలలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇన్‌చార్జిలతో నిర్వహించబడుతున్న ఎంఈవో, డీఈవో తదితర ముఖ్యమైన పర్యవేక్షణ పోస్టులో రెగ్యులర్ పద్ధతిలో పర్యవేక్షణ అధికారులను వెంటనే నియమించాలని, అలాగే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.లక్ష్మయ్య, ఎన్ఎన్. రాజుతో జిల్లానాయకులు వై.వజ్రయ్య, యు.శ్రీహరి, కె.మధుసూదన్ పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఎంపీ చామలకు శుభాకాంక్షలు తెలిపిన వేమళ్ల సత్యనారాయణరెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



పార్లమెంట్ ఎన్నికల్లో రెండులక్షలకు పైగా మెజార్టీతో గెలుపొందిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియచేసినట్లు జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నివాసంలో ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వేగంగా పుంజుకుంటున్న బిజెపి

చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో బిజెపి రోజు రోజుకు చాప కింద నీరులాగా శరవేగంగా పుంజుకుంటుందని ఆ పార్టీ మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్ అన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో ఎన్డీఏ కూటమి మరోసారి ఘన విజయం సాధించడంతో శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా దేశ ప్రజలు మరోసారి మోదికి పట్టం కట్టారని అన్నారు. అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన సీతారాంనాయక్‌కి నర్సంపేట నియోజకవర్గం నుండి ప్రజలు ఆదరించారని, గతంలో ఎన్నడు లేని విధంగా చెన్నారావుపేట మండలం నుండి బిజెపికి 2759 ఓట్లు వేశారని అన్నారు. మండల, జిల్లా నియోజకవర్గ పార్టీ నాయకుల ఆదేశాలతో రాభోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తామని అన్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టబోతున్న నరేంద్రమోదికి మండల పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు కొండి లక్ష్మినర్సయ్య, నామోజు బ్రహ్మచారి, వీరమల్ల మహేందర్, కందాల చంద్రమౌళి, మరాఠీ ఉప్పలయ్య, వనపర్తి కొమురయ్య, కందికొండ అఖిల్, మురహరి నవీన్, పోతరాజు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన పల్లకొండ ఐలయ్య ఇటీవల వడ దెబ్బతో మృతిచెందగా బాధిత కుటుంబానికి ఆదర్శ కాలనీ వారు శుక్రవారం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి క్వింటాన్ బియ్యంతో పాటు ఇతర సామాగ్రి సుమారు రూ.10వేల విలువ చేసే వస్తు సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఇళ్ల సూరయ్య, గొడిశాల సురేందర్‌గౌడ్, కాలే రాములు, కోరె రవి, ముదురు రమేష్, కంది నారాయణరెడ్డి, ఎర్ర రవీందర్, పులి రమేష్, కుసుమ సారంగం, ఇళ్ల ప్రసాద్, ఆరె శివయ్య, ముత్యం రాజు, నరిగె రవి,నరిగే శివరాజు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

**మహిళా అభివృద్ధి స్త్రీశిశు**

**సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి**

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త



రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, వాలంటరీ రిటైర్మెంట్ వాళ్లకి కూడా బెనిఫిట్స్ వర్తింపజేయాలని కోరుతూ మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణని కోరడం జరిగింది. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి నేతృత్వంలో సచివాలయంలో ఐసిడిఎస్ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 1975లో ఐసిడిఎస్ ప్రారంభమైనప్పటి నుండి సదీర్ఘ కాలంగా సేవలు అందించి రిటైర్ అవుతున్న టీచర్స్ కి లక్ష రూపాయలు ఆయాకు 50వేలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించడంపై టీచర్లు ఆందోళన చెందుతున్నారని, చాలీచాలని వేతనాలతో ఇన్నాళ్లు సేవలందించి వృద్ధాప్యంలో చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడవలసి వస్తుంది కాబట్టి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, వేతనంలో సగం పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. అంతేకాకుండా అనేక రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఉద్యోగానికి రాజీనామా చేసిన వారికి కూడా బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా నడపాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, జనాభా ప్రాతిపదికన అదనపు టీచర్లను నియమించాలని , పెండింగ్ ఏరియర్స్, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. అనంతరం కమిషనర్ క్రాంతి వెస్లీని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎం. వేదవతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం. అరుణ, రాష్ట్ర నాయకులు రమాతార, ఎల్లమ్మ, శిరీష, రాధ పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,**
**దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, జూన్ 7, ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ఎంఆర్సి భవనంలో శుక్రవారం పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తారన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలలను కాపాడుకోవాలన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు నర్సింహులు, రఘు, వీరభద్రయ్య, జుమ్మిలాల్, కరుణ, సిఆర్పిలు సరిత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఆవాస ప్రాంతంలోని బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే కార్యక్రమం

నెక్కొండ, జూన్ 7,ప్రభాతవార్త



బడి బాట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆవాస ప్రాంతంలోని బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే కార్యక్రమం నెక్కొండ గ్రామంలో నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామ పంచాయతీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సదానందం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమమును గ్రామంలోని తల్లిదండ్రులు ఈ అవకాశంను ఉపయోగించుకొని మీ పిల్లలను మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్, ఉపాధ్యాయులు ఐలయ్య, బాలికల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మీసేవ సెంటర్స్ ఆకస్మికంగా తనిఖీ

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం నర్సంపేట పట్టణంలో అధిక మొత్తంలో మీసేవ సెంటర్స్ లో డబ్బులు ఎక్కువ వసూలు చేస్తున్నారు అనే సమాచారంతో శుక్రవారం నర్సంపేట పట్టణం మరియు మండలంలోని మీసేవ సెంటర్స్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగముగా అన్ని మీసేవ సెంటర్స్ లో రేట్స్ చార్ట్, లోగోస్ మరియు మీసేవ కాల్ సెంటర్ నెంబర్ను స్థానిక మండల తహసీల్దార్, ఈడీఎం మరియు డీఎం నెంబర్స్ మీసేవ సెంటర్స్ లో ఏర్పాటు చేసారో లేదా అని తనిఖీ చేశారు. అధిక మొత్తం వసూలు చెసినచో మరియు మీసేవ సెంటర్ ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశంకి మార్చినచో సెంటర్స్ అట్టి సెంటర్స్ పై చర్య తీసుకోబడును అని మరియు ప్రజలు ఎవరైనా మీసేవ సెంటర్స్ ఉన్నా రేట్స్ ప్రకారం కాకుండా అధిక వసూలు చేసినచో పై నెంబర్కి ఫోన్ చేసి తెలుపగలరు. ప్రజలు ఎవరైనా రేట్స్ ప్రకారం అమౌంట్ ఇవ్వగలరు అని తెలియజేశారు. ఈ తనిఖీలో ఈడీఎం రాజకుమార్, టిఎస్టిఎస్ డీఎం యుగేందర్, టిఎస్ ఆన్లైన్ డీఎం రాకేష్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి

**-అధికారులు దృష్టి సారించాలి**

**-మండల సభలో పలువురు సభ్యుల ఆవేదన**

చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త



గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఒదున ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని పలువురు ఎంపిటిసి సభ్యులు పేర్కొన్నారు. మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం వుక్రవారం ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. వివిధ శాఖల వారిగా అధికారులు సమీక్షా నిర్వహించ సాగారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి సభలో మాట్లాడుతూ అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. చెన్నారావుపేటలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు సక్రమంగా అందడం లేదన్నారు. దీంతో గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోతుందన్నారు. వారికి సక్రమంగా వేతనాలు రావడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. గ్రామంలో సైతం మంచినీటి కొరత ఎక్కువగా ఉందన్నారు. ఆదర్శంగా ఉండాల్సిన మండల కేంద్రం అస్తవ్యస్థంగా ఉందన్నారు. అలాగే మండలంలోని ఉప్పరపల్లి, లింగగిరి, లింగాపురం, ఎల్లాయిగూడెం గ్రామాలకు బస్సు సౌకర్యాలు కొనసాగించాలని సభ్యులు విజేందర్రెడ్డి, రమేష్, లక్ష్మి, రమాబాయిలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇవే కాకుండా వర్షాకాలం మొదలైనందున మురుగు నీరు లేకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు కృషి చేయాలన్నారు. కాగా ఆయా శాఖల వారిగా అధికారులు నివేదికలు అందించగా చేసిన తీర్మానాలకు సభ్యులు ఆమోదించగా సభను ముగించారు. జడ్పిటిసి పత్తినాయక్, ఎంపిడివో గోవిందరావు, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపివో శ్రీధర్రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఇంచార్జి డీఈ మంగిలాల్, సరోజతో పాటు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్

ఖానాపురం, జూన్ 7, ప్రభాతవార్త

అశోక్నగర్ గ్రామంలో కోయకుల ఆదివాసీ ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు. పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న రవీందర్ రావు మాట్లాడుతూ ఆదివాసీల అందరికీ మరియు అశోక్నగర్ గ్రామ ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి దయ దక్షిణాలతో ఆశీర్వాధంతో ఈ ప్రాంత ప్రజలంతా ఆయురారోగ్యంగా ఉండాలని సుభీక్షంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డికి మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు ఉండాలని అన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్, కోయ కుల సంఘం దొర వట్టం పేరుమన్న పటేల్, కొట్టెం నర్సయ్య, మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, మాజీ వార్డ్ మెంబర్ పోనుగోటి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునేందర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ముసుకు మోహన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి కర్ల రాజేందర్, యూత్ కార్యదర్శి దొడ్ల మురళీ, బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు కదురు సారయ్య, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు జాడి వెంకటేష్, గ్రామ కార్యదర్శి ఈసం నర్సయ్య, బొంపల్లి అనిల్, దొడ్ల కిరణ్, ఏరూప లక్ష్మణ్, ఇరుప వీరస్వామి, ఆదివాసి కుల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టితోనే అభివృద్ధి సాధ్యం

**-పెండెం శివానంద్ మార్కండేయనగర్**

**డెవలప్మెంట్ సొసైటి అధ్యక్షులు**

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త



సమిష్టితోనే అభివృద్ధి సాధ్యపడుతుందని మార్కండేయనగర్ డెవలప్మెంట్ సొసైటి అధ్యక్షులు పెండెం శివానంద్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోని మార్కండేయ నగర్ డెవలప్మెంట్ సొసైటి వార్షిక ఆధాయం రెండు లక్షల ముప్పై రెండు వేల మూడువందల రూపాయలు (2,32,300), పురుషుల పొదుపు సంఘం ద్వారా అరవై వేల(60,000) లాభం ఆర్జించిందని అధ్యక్షులు పెండెం శివానంద్ అన్నారు. మార్కండేయ కాలనీలోని చిటీలు, ఇతర ఆధాయముల ద్వారా ఆదాయం సమకూరినట్లు తెలిపారు. మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ సొసైటి అభివృద్ధికి సహకరించిన అధ్యక్షులు బాల్నె సర్వేషంకు ధన్యవాదాలు తెలిపారు. సొసైటి బాధ్యుల సహకారంతోనే సమిష్టిగా పనిచేయడం వల్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధికి సహకరించిన సొసైటి బాధ్యులు బాల్నె సుభాష్, కూరపాటి మాణిక్యరావు, ఆడెపు కొమ్మాలు, జడల శ్రీనివాస్, కూచన రవీందర్, కూచన ప్రసాద్, గొల్లపల్లి మల్లేషం, అడ్డగట్ల రవి, మాటేటి శ్రీధర్, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బడిఈడు పిల్లలు బడిలో చేర్పించాలి

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త



బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించి ఉత్తమ విద్యను అందించాలని జిల్లా ప్రజాపరిషత్ బాలుర హైస్కూల్ ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ద్వారకపేట రోడ్డు 19వ వార్డు, 50వ వార్డు మంది పిల్లలకు ప్రభుత్వ స్కూల్ గురించి క్యాన్వాసింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్. రమేష్కుమార్, చానా ఉమమహేశ్వరి, డి. రమేష్, ఆబేదాతంసం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త



మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన కుండె సమ్మక్క శుక్రవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్యగోపాల్నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ గ్రామానికి చేరుకోగా మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో కుండె కుమారస్వామి, నన్నెబోయిన రమేష్, బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య, మధుసూదన్రెడ్డి, నర్సయ్యగౌడ్, కోరె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, జూన్07, (ప్రభాతవార్త)
సింగరేణిలో గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ ఆదేశించారు. ఇటీవల నూతనంగా నియమితులైన జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ శుక్రవారం భూపాలపల్లి ఏరియాలో సింగరేణి గిరిజన ఉద్యోగుల రిజర్వేషన్ సమీక్ష కోసం సందర్శించారు. ముందుగా సింగరేణి అతిథి గృహంకు రాగా ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులతో వారి



సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత జీఎం సయ్యద్ హబీబ్‌హుస్సేన్, ఎస్ఓటుజీఎం కవీంద్ర, డీజీఎం పర్సనల్ అజ్మీర తూకారాంతో పాటు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గిరిజన ఉద్యోగులకు రిజర్వేషన్లు, బెనిఫిట్స్, విధులలో జరిగే ఆటంకాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ క్రమంలో గిరిజన ఉద్యోగులకు రిజర్వేషన్ ప్రకారం ప్రమోషన్లను అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు కృష్ణయ్య, నాగేశ్వర్‌రావు, భాస్కరరావు, రమేష్, ఫారెస్ట్ ఆఫీసర్ కర్ర, డీవైపీఎం శ్యాంప్రసాద్, లైజన్ ఆఫీసర్ రమేష్, మోహన్, శంకర్, హేమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

చెన్నారావుపేట, జూన్ 7, (ప్రభాతవార్త)



విద్యార్థుల హాజరు శాతం పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. నూతన విద్యాసంవత్సరానికి ప్రభుత్వం నుండి మంజూరి అయ్యే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌ను స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యను భలోపేతం చేసేందుకు దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు సైతం తమవంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలన్నారు. మన ఊరు మనబడిని బలోపేతం చేస్తేనే ప్రజకు ఉచిత విద్య అందుతుందన్నారు. అలాగే పాఠశాల అమ్మ ఆదర్శ మరమ్మత్తు పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా జరుగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గోవిందరావు, ఎంఇవో రత్నమాల, ఈశ్వరయ్య, హెచ్ఎంలు ప్రభాకర్‌రావు, భద్రయ్య, రవీందర్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, కొమురయ్య, యాకయ్య, కట్టస్వామి, అనిల్, కృష్ణమూర్తి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతంగా చేయాలి

దుగ్గొండి, జూన్ 7, (ప్రభాతవార్త)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పనులను వేగవంతగా చేయాలని వరంగల్ జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సుభాష్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ఈ నెల పదో తరగతి వరకు అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్ని పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. 12న పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. యూనిఫామ్, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందించాలన్నారు. ప్రతి ప్రైమరీ పాఠశాల విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్ట్రేషన్ ద్వారా బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. పలు అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, ఉపాధ్యాయులు ఎస్‌కే అహ్మద్, మహేష్, సంధ్యారాణి, సుశీల, వీరభద్రయ్య, రజిని, జుమ్మిలాల్, కరుణ, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

దుగ్గొండి, జూన్ 7, (ప్రభాతవార్త)



మానవ మనుగడ కోసం మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో డాక్టర్ అరుంధతి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం వన నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన సేవకులు వన నర్సరీలను బాగా పెంచాలన్నారు. ఈ వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలు అందేవిధంగా చేయాలన్నారు. అధికంగా మొక్కలు పెడితే బాగా వర్షాలు కురిసి సమృద్ధిగా చెరువులు నిండి రైతుల పంటలు బాగా పండుతాయన్నారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులను పరిశీలించారు. గ్రామంలో వంద శాతం నీటి ఇంటి పన్నులు వసూలు అయ్యేలా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో పారిశుద్ధ్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండాయిల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ వైద్యానికి చట్టబద్ధత కల్పించాలి

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :
గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఆర్ఎంపీ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ బృందాల తనిఖీలు తక్షణమే నిలుపుదల చేయాలని సీపీఐ(ఎం.ఎల్)మాస్‌లైన్ ప్రజాపంథ డివిజన్ నాయకుడు సున్నం వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చిన్నఆర్లగూడెం గ్రామంలో ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సున్నం వీరభద్రం మాట్లాడుతూ .. ప్రభుత్వం నియమించిన హెల్త్ ఆశావర్కర్‌లు, ఇచ్చే ట్యాబ్లెట్‌లు, ప్రజలకు వచ్చే అనారోగ్య సమస్యలు తగ్గించడం లేదని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆర్ఎంపీ వైద్యులకు చట్టబద్ధత కల్పిస్తే గ్రామాల్లో ఉన్న ప్రజల ఆరోగ్యాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. పట్టణంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులను పట్టించుకోకుండా గ్రామాల్లో ఉన్న ఆర్ఎంపీ వైద్యుల నోట్లో మన్నుకొట్టే ప్రయత్నాలు ప్రభుత్వం చేపట్టిందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాయన్న, కొమరం బాబు, కుర్స రామచిట్టి, అర్జున్, గంగరాజు, కన్నయ్య, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాట్‌సర్క్యూట్‌తో కాలిపోయిన టీవీలు, ఫ్రిజ్‌లు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :
దుమ్ముగూడెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం వచ్చిన చిన్నపాటి గాలి దుమారానికి విద్యుత్ స్తంభం వైర్లపై చెట్టు కొమ్మలు పడడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి గ్రామంలోని కొంతమంది ఇండ్లలో టీవీలు, ఫ్రిజ్‌లు కాలిపోయాయి. దీంతో ఏం జరిగిందో అర్థం కాక ఇండ్లలో ఉన్న ప్రజలు కేకలు వేశారు. కాగా టీవీలో, ఫ్రిజ్‌లో షాట్ సర్క్యూట్ అయి పొగలు రావడంతో భయాందోళనకు గురయ్యారు. దుమ్ముగూడెం బ్రాంచ్ పోస్టు తపాలా కార్యాలయంలో కంప్యూటర్ సీపీయూ, మానిటర్ విద్యుత్ షాట్ సర్క్యూట్ కాలినట్లు తెలిసింది.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ప్రశాంతంగా సప్లమెంటరీ పరీక్షలు

భూపాలపల్లి, జూన్07, (ప్రభాతవార్త)
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో శుక్రవారం పదవ తరగతి సంప్లమెంటరీ గణితం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 117 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 101 మంది కాగా 16 మంది గైర్హాజర్ అయినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించగా మున్సిపల్ శాఖ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేయించగా, వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యేందుకు ఉచితంగా రవాణ సౌకర్యం కల్పించామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించటం కోసం గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషినల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## పట్టణంలో ఒకరి మృతి

భూపాలపల్లి, జూన్07, (ప్రభాతవార్త)
భూపాలపల్లి పట్టణంలోని రాంనగర్‌లో నివాసం ఉంటున్న పంగ రమేష్(45) అనుమానాస్పదంగా మృతి చెందినట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పంగ రమేష్ తన బాత్‌రూంలో ఒంటిపై గాయాలతో చనిపోయి ఉండగా, అతని చావుకి గతంలో అప్పు ఇచ్చిన డబ్బుల విషయంలో గొడవలు జరిగాయని, ఇందుకు చంపుతామని బెదిరించిన దొంత మల్లేష్, అతని కుమారుడు నాగరాజుపై అనుమానం ఉందని మృతుని తమ్ముడు పంగ శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక ప్రకటించాలి

### -ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, జూన్ 7, (ప్రభాతవార్త)
రైతాంగ సమస్యల పరిష్కారానికి సమగ్ర వ్యవసాయ పంటల రుణ ప్రణాళికలను తక్షణమే ప్రకటించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వసుకుల మట్టయ్య అధ్యక్షతన నర్సంపేటలోని స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమై రైతులు విత్తనాలు విత్తడానికి సిద్ధమైన ఇంతవరకు వ్యవసాయ శాఖ గాని రాష్ట్ర ప్రభుత్వం గానీ సమగ్రమైన అంచనాలతో రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు రుణాలు యంత్రాలు సమకూర్చకపోవడం ఆందోళన కలిగిస్తుందని మరోవైపు విత్తన కంపెనీ యజమానులు వ్యాపారులు దళారులు కుమ్మక్కై రైతుల విత్తన అవసరాలను అమాయకత్వాన్ని గమనించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కన్నా రెట్టింపు ధరలతో రైతులకు విత్తనాలను విక్రయిస్తూ అధికార యంత్రాంగం నామమాత్రపు తనిఖీలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప రైతులకు అవసరమైన విత్తనాలను సరఫరా చేయడంలో దృష్టి పెట్టడం లేదన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి దశల వారి ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య, కుసుంబ బాబురావు, మహమ్మద్ ఇస్మాయిల్, మోహన్, మానయ్య, వెంకటయ్య, కిషన్, కొమురయ్య తదితరులతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి**

మరిపెడ,జూన్7,ప్రభాతవార్త



వర్షాకాలం సమీపిస్తున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జెండాలతండాకు చెందిన భూక్య రెడ్యానాయక్ పాముకాటుకు గురికావడంతో శస్త్రచికిత్స చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పాముల బెడదలు ఎక్కువగా ఉంటాయని రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. జూన్, జూలై మాసాల్లో పాములు తమ ఆవాసాలు, బోర్యాల నుండి బయటకు ఆహారం కొరకు పొలంగట్ల పొదల వెంట సంచరిస్తుంటాయన్నారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకున్నట్లైతే వాటి బారి నుండి తమ ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు దరిచేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. మనం ఉండే ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిలిచిన చోట బ్లీచింగ్ ఫౌడర్‌గాని, ఆయిల్ బాల్స్‌గాని వేయాలన్నారు. భోజనం చేసే ముందు కాళ్ల చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. ఆయన వెంట వైద్యసిబ్బంది ఉన్నారు.

## ప్రెస్‌క్లబ్ బయ్యారం నూతన కమిటీ ఎన్నిక

బయ్యారం,జూన్7,ప్రభాతవార్త



బయ్యారం నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు నాయిని ఇంద్రారెడ్డి పాత కమిటీని రద్దు చేశారు. కమిటీ నూతన అధ్యక్షునిగా సంకపల్లి సుమన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రచ్చ చంద్రమౌళి, ఉపాధ్యక్షునిగా వెంకట్రావ్, సహాయ కార్యదర్శిగా ఎస్.కె జిలాని, కోశాధికారిగా ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులుగా వల్లెపల్లి కపిల్‌కుమార్, దొంతు నర్సయ్య, వినయ్, కేస మునేందర్, మంగు, కార్యవర్గ సభ్యులుగా నీలారపు సంపత్, మండ నవీన్, రావుల సందీప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ రెండవసారిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల జర్నలిస్టుల సమస్యలను ఐక్యంగా పరిష్కరించుకోవాలన్నారు. మండలంలో జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూం ఇల్లు, ప్రెస్‌క్లబ్ కార్యాలయ ఏర్పాటుకు ఐక్య పోరాటాలు నిర్వహించి హక్కుల కోసం శక్తివంచన లేకుండా సమిష్టిగా కృషిచేయాలని కోరారు.

## డిడిలు తీసిన గొల్లకుర్మలకు నగదు బదిలీ చేయాలి

బయ్యారం,జూన్7,ప్రభాతవార్త

డిడిలు తీసిన గొల్లకుర్మలకు నగదు బదిలీ చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య డిమాండ్ చేశారు. జిల్లా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వేలమంది డిడిలు కట్టి ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విదంగా గొర్రెల పంపిణీపై స్పష్టమైన హామి ఇవ్వకుంటే ఆందోళన చేస్తామన్నారు. డిడిల డబ్బులు తిరిగి ఇవ్వడం కాకుండా గొర్రెలకు బదులుగా నగదుబదిలీ చేసి గొల్లకుర్మలను ఆదుకోవాలని కోరారు. గతంలో గొర్రెల పంపిణీలో అనేక అక్రమాలు జరిగాయని విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రఘుయాదవ్, గోవిందు, మల్లేశం, మల్లేష్, రాజుయాదవ్, శ్రీనివాస్, మల్లయ్య, శ్రీను, రాంబాబు, రవి, వీరన్న, నరేందర్, రమేష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త



పట్టణంలోని వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డా. పొనుగోటి గోపాల్, వేములపల్లి సుబ్బారావు, అధ్యక్షులుగా నాగిశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మోతె ఇంద్రసేనారెడ్డి, కోశాధికారిగా డా.నాగిశెట్టి ప్రసద్, ప్రధాన కార్యదర్శిగా మోతె ఇంద్రసేనారెడ్డి, కోశాధికారిగా డా.పెండెం భాస్కర్, సభ్యులుగా వెంకట్, రామ్‌రాజ్, భాస్కర్‌రెడ్డి, సురేష్, శ్రీనివాసులును ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఉరుకులు పరుగులు ఒత్తిడిమయ జీవన విధానంలో నడక అనేది శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని క్రమం తప్పకుండా వాకింగ్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ జిమ్ సెంటర్ నుండి యోగా కేంద్రాముల అభివృద్ధి, వాకింగ్ ట్రాకుల అభివృద్ధికి కృషి చేయాల్సిందిగా కోరారు. ఇవేకాకుండా వాకింగ్ అసోసియేషన్ తరుపున హరితహారం, విద్యా, వైద్యపరంగా అవసరమైన పేదలకు సామాజిక కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డా.రవి, కృష్ణ, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, క్రిష్ణ, అమీన్, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రభాకర్, బద్రుసార్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని మాంటిస్సోరి హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త

మాంటిస్సోరి పేరుతో అనుమతి ఉంటే దానికి భిన్నంగా మాస్టర్‌మైండ్స్ మెడికల్ ఐఐటి పేర్లతో నర్సంపేట పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖాధికారి, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కానీ విద్యాశాఖ అధికారులు చెప్పినప్పటికి కూడా పట్టించుకోకుండా మాస్టర్ మైండ్ పేరుతో స్కూల్ యాజమాన్యం ప్రచారం నిర్వహిస్తుందన్నారు. ఇట్టి పాఠశాల నిర్వాహకులపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు ప్రశాంత్, వినోద్, రఘు, శ్రీధర్, మురళి, కృష్ణ, రవీందర్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజను భయాందోళనకు గురి చేస్తే చర్యలు

దుగ్గొండి, జూన్ 7, ప్రభాతవార్త

ప్రజలను భయాందోళనకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ పరమేష్ అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన పరికి కట్టయ్య మధ్యం మత్తులో గిర్నిబావి గ్రామానికి వచ్చి రోడ్డుపై ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ చేతిలో ఇనుపరాడ్ పట్టుకొని బూర్గుల రమేష్ ఇంటి వద్దకు వెళ్లి బెదిరించి ఫర్నిచర్‌ను ధ్వంసం చేసినందుకు పరికి కట్టయ్యపై కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా 14 రోజులు రిమాండ్ విధించడం జరిగిందన్నారు. రౌడీ వేశాలు వేస్తే ప్రజలను భయాబ్రాంతులకు గురిచేసే వారిపై భూతగాదాలలో గొడవలు పెట్టుకున్న ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ఇమామ్‌శావలి దర్గాలో పూజలు

మహబూబాబాద్,జూన్6,ప్రభాతవార్త




మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పొరిక బలరాంనాయక్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ విజయం నమోదు చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి హరుణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈదులపూసపల్లి ఇమామ్ శావలి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నియోజకవర్గంలో వెనుకబడిన మైనార్టీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా పీటాధిపతి షేక్ అన్వర్‌పాషా, హైమత్‌ఖాన్, అమీర్, సుభాహన్, ఇమ్రాన్, పాపుల్, మోయిన్, ముబీన్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు రక్షణ కోసమే షీటీంలు పనిచేస్తున్నాయి

**-అధనపు ఎస్పి చెన్నయ్య**

మహబూబాబాద్,జూన్7,ప్రభాతవార్త




విద్యార్థినిలు, మహిళల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని జిల్లా అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య అన్నారు. శుక్రవారం జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన షీటిం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఎంతో జాగ్రత్తగా ఉండాలని ఇంటి నుండి బయటకు వచ్చినప్పటి నుండి తిరిగి ఇంటికి వెళ్లే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా షీటీం ఏఎస్సై ఆనందం మాట్లాడుతూ విద్యార్థినిలు, మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురైతే వెంటనే షీటీంలను సంప్రదించాలని సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్ చేయాలని తెలిపారు. మహబూబాబాద్ షీ టీమ్స్ వాట్సప్ నెంబర్‌లు 8712656935, 7901142009 నెంబర్లను సంప్రదించాలన్నారు. షీటీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులో పిచ్చిమొక్కల తెలగింపు

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త

పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్ సూచనల మేరకు కూరగాయల మార్కెట్ వద్ద, పెద్ద కాలువ వద్ద, సంజీవని ఆశ్రమం కాలనీ సైడ్ డ్రైనేజీ, వేపుగా పోరిగిన చెట్టు కొమ్మలను జేసిబితో తొలగించి పూడికలు తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ జిల్లా గ్రంధాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, డాక్టర్ మోహన్‌రావు, సంగెపు శ్రీధర్, జవాన్‌భారత్, 11వ వార్డు మున్సిపాలిటీ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.



## నోట్ పుస్తకాలు విక్రయాలు ఆపాలని ఎమ్మెల్యే వినతి

తొర్రూరు,జూన్ 07,(ప్రభాతవార్త



ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు నోట్ పుస్తకాలు స్కూల్ యూనిఫార్మ్లు ఇతర స్టేషనరీ సామాన్లు ప్రైవేటు పాఠశాలల్లో విక్రయాలు నిలిపివేయాలని కోరుతూ స్టేషనరీ బుక్స్ వ్యాపారులు గురువారం ఎమ్మెల్యేకి యశస్విని రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సంరదృంగా సంగం అధ్యక్షుడు గంజి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలు చూపట్టడం వల్ల తమ ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విక్రయాలు చేపట్టొదని ఉత్తర్వులు జారీ చేసిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు పుస్తకాలు కొనాలని ఆదేశ్వాలు జారీ చేస్తూ మెసేజ్లు పెడతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్టేషనరీ వ్యాపారులు శోభన్ ఉప్పలయ్య, వెంకట్, సూరిబాబు, వసంత్ ఉన్నారు.

## పలువురిని పరామర్శించిన రెడ్డి సంక్షేమసమాఖ్య నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :

మణుగూరు మండలం సాంబాయిగూడెంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు రెడ్డి కులస్తులను మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు పరామర్శించారు. సాంబాయిగూడెం గ్రామానికి చెందిన జంబూల రాఘవరెడ్డి పక్షవాతంతో అదే గ్రామానికి చెందిన పసునూరి రాధమ్మ, నర్సమ్మలు అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారిని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీవీకాలనీలో పోలీస్ కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, గతంలో ఏర్పాటుచేసిన పోలీస్ కంట్రోల్‌రూమ్‌ను పునరుద్ధరించి సిబ్బందిని నియమించాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల పీవీకాలనీలో వరుస దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డిని కలిసి పోలీస్ కంట్రోల్‌రూమ్‌ను పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఏరియాలో సుమారు 2600మంది కార్మికులు పనిచేస్తున్నారని, సుమారు 2వేల మంది పీవీకాలనీలోనే నివాసముంటున్నారని, కాలనీల్లో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించాలని, గతంలో ఏర్పాటుచేసిన పోలీస్‌కంట్రోల్‌రూమ్ వద్ద సిబ్బందిని నియమించాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సమాత్రమే చేయాలి

కరకగూడెం,ప్రభాతవార్త:

కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైధ్యాధికారి డా.కారం మధు శుక్రవారం మండలంలోని గ్రామీణ వైద్యులతో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆర్ఎంపీ,పీఎంపీలు కేవలం ఫస్ట్ ఏయిడ్ మాత్రమే చేయాలని అర్హతకు మించి వైద్యం చేయకూడదన్నారు. వర్షాకాలం సమీపించడంతో సీజనల్ వ్యాదుల ప్రబలే అవకాశం ఉందని తమ వద్దకు వచ్చిన వారికి సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. జ్వరం,దగ్గుతో వచ్చిన వారికి ప్రథమ చికిత్స అందించి ప్రభుత్వాసుపత్రికి పంపించాలని సూచించారు. మండలంలోని గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**-జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారి అబ్దుల్‌బేగం**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :



నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవని జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారి అబ్దుల్‌బేగం అన్నారు. ఆమె శుక్రవారం మణుగూరు సబ్‌డివిజన్‌లో వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అన్నిరికార్డులు పరిశీలించారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలకు సంబంధించిన అన్నిరికార్డులు సక్రమంగా ఉండాలని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే పోలీస్ కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వ్యవసాయ అధికారి రామశివరావు, కరకగూడెం వ్యవసాయ అధికారి చటర్జీ తదితరులు పాల్గొన్నారు.

## సఖీ బియ్యం వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :



మణుగూరు మండలం పీకే-1 సెంటర్‌కు చెందిన రొండ వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందడంతో శుక్రవారం సఖీ జాతీయ మహిళా మండలి చైర్మన్ అండ్ ఫౌండర్ నరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50కేజీల బియ్యం వితరణగా అందజేశారు. సఖీ జాతీయ మహిళా మండలి సభ్యులు పూజారి జ్యోతి, స్వరూప, స్వర్ణలత, సుజాత, మంగ, లక్ష్మిబాయి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

**- డోర్‌టూడోర్ క్యాంపెన్‌లో టీచర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :

మణుగూరు మండలం కూనవరం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మీరాహుస్సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా డోర్‌టూడోర్ క్యాంపెన్ నిర్వహించారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలతో పాటు విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ప్రమీల, ఉపాధ్యాయులు సారయ్య, రత్నకుమార్, ఆదినారాయణ, కృష్ణకుమారి, చాయాదేవి, క్లస్టర్ హెల్త్ ఆఫీసర్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్




వీరాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అశ్వాపురం,జూన్07,ప్రభాతవార్త.

అశ్వాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో నేడు(శనివారం)ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 12గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులు వినియోగదారులు మరమ్మతుల ప్రాధాన్యతను గుర్తించి సహకరించాలని కోరారు.

# తొర్రూరు వార్త

## జీలుగులు అందుబాటులో ఉంచాలి

నెల్లికుదురు, జూన్ 7, ప్రభాతవార్త

మండలంలో రైతులకు జీలుగ విత్తనాల కొరత ఉన్నందున ఏలాంటి కొరతలేకుండ అందుబాటులో ఉంచాలని మండలంలోని నైనాల గ్రామానికి చెందిన రైతు దండంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండలంలో జీలుగులు కొరత ఉందని, రైతులకు సరిపడే విదంగా జీలుగ విత్తనాలు అంటుబాటులో లేకపోవడంతో ఇబ్బందలకు గురౌతున్నామని, మొదటి దఫవచ్చిన జీలుగ విత్తనాలు అయిపోయాయాని సంబంధిత పర్టీలైజర్ షాపుల నిర్వహాకులు అంటున్నారని, అధికారులు స్పందించి రైతులకు సరిపడే విదంగా జీలుగ విత్తనాలతోపాటు, పంటల సాగు విత్తనాలు పత్తి, మిరుప, వరి వంటి విత్తనాలు కొరతలేకుండా చూడాలని కోరారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మీక తనిఖీ

ఇనుగుర్తి, జూన్ 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంను జిల్లా వైద్యాధికారిని కళవతిబాయి శుక్రవారం ఆకస్మీక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసత్రికి సంబందించిన పలు రికార్డులను పరిశీలించి సహాజ ప్రసవాలు ఎక్కువగా అయ్యే విదంగా చూడాలని, ప్రస్తుతం వర్షాకాల సీజన్ ఐనందున ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, నీరు నిల్వ ఉండకుండ చూసుకునే విదంగా ప్రజలకు అవగాహాణ కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. విదులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహిరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిప్యుటి డిఎంఅండ్ఎచ్ఓ కె ప్రసాద్, డిపిఎచ్ఎస్‌కె మంగమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మరమత్తులకు నోచుకోని మిషన్ భగీరథ పైప్‌లైన్

**నిర్లక్ష్యంగా అధికారులు**

దంతాలపల్లి,జూన్ 7, ప్రభాతవార్త



బీరిశెట్టిగూడెం గ్రామంలో గత వారం రోజులుగా మిషన్ భగీరథ మెయిన్‌లైన్ పైపులు లీక్‌కావడంతో నీరు వృధాగా రోడ్లపై ప్రవహిస్తుంది. మంచినీరు వృధా కావడంతో నీరు కలుషితం అవుతుందని గ్రామప్రజలు అందోళన చెందుతున్నారు. కలుషితమైన నీరు తాగడం వలన ఈ వర్షాకాలంలో రోగాలు వ్యాపించే ప్రమాధం ఉందని గ్రామప్రజలు వాపోతున్నారు. మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండ వెంటనే పైప్‌లైన్ మరమత్తులు చేయించాలని కోరుతున్నారు.

## గ్రూప్-I పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### -వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

హనుమకొండ ఎడ్యుకేషన్,(ప్రభాతవార్త):




ఈనెల 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు సజావుగా నిష్పక్షపాతంగా జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కాలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శాఖల అధికారులు, రూట్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులతో జరిగిన సమావేశంలో పరీక్షల సమర్ధ నిర్వహణకు అదనపు కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. గ్రూప్ వన్ పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని అన్నారు. జిల్లా నుండి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షకు హాజరవుతున్న 9092 మంది అభ్యర్థుల కొరకు 17 కేంద్రాలలో కనీస సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ చంద్రమోహన్, రూట్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-I పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### -వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

హనుమకొండ ఎడ్యుకేషన్,(ప్రభాతవార్త):

ఈనెల 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు సజావుగా నిష్పక్షపాతంగా



జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కాలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శాఖల అధికారులు, రూట్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులతో జరిగిన సమావేశంలో పరీక్షల సమర్ధ నిర్వహణకు అదనపు కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. గ్రూప్ వన్ పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని అన్నారు. జిల్లా నుండి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షకు హాజరవుతున్న 9092 మంది అభ్యర్థుల కొరకు 17 కేంద్రాలలో కనీస సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ చంద్రమోహన్, రూట్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని సీఎంఓ పెసరు లింగారెడ్డి అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఛైర్మన్ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని అన్నారు. తుర్కపల్లి గ్రామంలోని విద్యార్థుల వద్దకు వెళ్లి ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక వసతుల గురించి వివరించారు.

## చోరీలకు పాల్పడుతున్న మహిళ దొంగ అరెస్ట్

వరంగల్ క్రైమ్,(ప్రభాతవార్త):



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఒంటరి మహిళా రోగులను లక్ష్యంగా చేసుకొని గొలుసు చోరీలకు పాల్పడుతున్న మహిళా దొంగను మట్టెవాడ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ మహిళా కిలాడీ నుండి పోలీసులు రూ.2,50,000 విలువైన 35 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి శుక్రవారం మట్టెవాడ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ వివరాలు వెల్లడిస్తూ తురసటి శారద ఈనెల 28వ తేదీన చికిత్స కోసం ఎంజిఎంకు వచ్చిన మహిళా రోగ్గి వద్ద బంగారు గొలుసును చోరీ చేసింది. ఈ సంఘటనపై బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని ఇన్‌స్పెక్టర్ గోపి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందానన్ఇన ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు నిందితురాలిని గుర్తించడం జరిగిందని తెలిపారు. నిదితురాలు మరోమారు చోరీ చేసేందుకు ఎంజీఎంకు వచ్చినట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో ఎస్ఐ విఠల్ తన సిబ్బందితో వెళ్లి నిందితురాలిని అదుపులోకి విచారించగా నిందితురాలు నేరాన్ని అంగీకరించడంతో పాటు గతంలో ఎల్కతుర్తి, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడినట్లుగా అంగీకరించడంతో పాటు ఆమె ఇచ్చిన సమాచారంతో చోరీ సొత్తును పోలీసులు స్వాధీం చేసుకొని మహిళా దొంగ అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ సంఘటనలో నిందితురాలిని పట్టుకోవడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి, ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్లు ఆలీ, హరికాంత్, రాజేందర్, మహిళా కానిస్టేబుల్ రమ్యలను వరంగల్ ఏసీపీ అభినందించారు.

## గ్రూప్-I పరీక్షకై కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### -వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

వరంగల్ క్రైమ్,(ప్రభాతవార్త):



రేపు జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ పోలీస్ కమీషనర్ వెల్లడించారు. శుక్రవారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఈ పరీక్ష నిర్వహణపై పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషనర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్ని రకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ పోలీసు కమీషనర్ వివరించారు. ఎవరైనా పోలీస్ అధికారుల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీ నిర్వహించడం నేరమని, ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.

# నేరాలు-దారుణాలు

## పాలెం ప్రాజెక్ట్‌పై పట్టింపులేదు

వెంకటాపురం(నూగూరు),జూన్07,(ప్రభాతవార్త):

పాలెం ప్రాజెక్ట్ నిర్వహణలో అధికారుల అలసత్వం రైతుల పాలిట శాపంగా మారింది అని దాని నిర్వహణలోపంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఆదివాసీ నవ నిర్మాణసేన(ఏఎన్ఎస్) రాష్ట్రఅధ్యక్షుడు ఆరోపించా రు.శుక్రవా రంనాడు రైతులతో కలసి ఆరుగుంటపల్లి,జెల్లకాలనీ మధ్య ఉన్నా ప్రాజెక్ట్ కాలువలను ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మాణం అయి దాశాద్దం దాటుతున్న సమస్యలు తీరడంలేదని కాలువ నిర్మాణం పనులు ఇంకా పూర్తికాలేదని ఆరుగుంటపల్లి వద్ద ప్రధానరహదారిపై బ్రిడ్జినిర్మాణం చేపడుతాం అని అధికారులు తెలిపారు అని దానికోసం ప్రధానరహదారి రకపోకలకు అంతరాయం లేకుండా ప్రక్కనుంచి వెళ్ళేందుకు మట్టితో కాలువను నింపి నెలరోజులు గడుస్తున్న కాని నిర్మాణపనులు ముందుకు సాగడంలేదని కాలువను మట్టితో నింపడం వలన గట్టిగా వర్షాలు పడితే నీరు కిందకు వెళ్ళె దారిలేక కోతకు గురై కాలువలు మట్టితో నిండె ప్రమాదంతోపాటు కింద రైతులకి నీరు అందడంలో ఇబ్బందులు ఎదురౌతాయి అన్నారు.రైతులు నారులు పోసుకునే సమయం దగ్గర పడుతున్న అధికారుల నిర్లక్ష్య దోరణితో దిగువ రైతులు చుక్కనీరు అందక ఇబ్బందులు పడడంతోపాటు ఎగువ ప్రాంతంలో కాలువ కోతకు గురి అయితే రైతుల పంటపొలాల్లో ఇసక మేటలు పోసి రైతులకి ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందన్నారు ప్రభుత్వాలు,పాలకులు మారిన ప్రాజెక్ట్ దుస్థితి మారడంలేదని ఎన్నికల వేళ ఓట్లకోసం వచ్చే పార్టీలు పాలెంవాగు ప్రాజెక్ట్ పనులు సకాలంలో పూర్తి చేసి రైతులకి నీరు అందిస్తాం అని చెప్పి పనులపై శ్రద్ధ చూపడంలేదన్నారు ఇక్కడ ఒకవేళ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే కాలువలో నింపిన మట్టిని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మూగ జీవులు మృతి

### ఒకేరోజు 11మూగ జీవుల మృతి

చిన్నగూడూరు,జూన్7,(ప్రభాతవార్త

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఏకంగా 11మూగ జీవాలు బలైన విషాధకర సంఘటన శుక్రవారం చిన్నగూడూరు మండలంలోని మంగోలిగూడెం, మేఘ్యతండాలలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం కిందటి రోజు రాత్రి వీచిన గాలివర్షానికి విద్యుత్ తీగెలు తెగిపడ్డాయి. తెల్లవారుజామున విద్యుత్‌ను పరిశీలించి తెగిన తీగెలను మరామత్తు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండడంతో మేతకు వెళ్లిన మూగజీవాలు వాటిని గమనించక విద్యుత్‌ఘాతానికి బలైయ్యాయి. రైతులు అనేకసార్లు లూప్‌లైన్ సరిగా లేదని మొరపెట్టుకోగా ఒక్కసారికూడా కన్నెత్తి చూడలేదని వారు ఆరోపిస్తున్నారు. పశువులు మరణించడానికి విద్యుత్‌శాఖ అధికారే కారణమని వారు అంటున్నారు. మంగోలిగూడెంలో విద్యుత్ ఘాతానికి 8పశువులు మృతిచెందగా మేగ్యతండాలో 3పశువులు మృతిచెందాయని తమకు ఆదెరువుగా ఉన్న పశువులు మరణించడంతో వారు దుఃఖసాగరంలో మునిగిపోయారు. దుక్కులు దున్నె సమయంలో ఇలాంటి ఘోరమైన పరిస్థితి రావడం తమను తీవ్రంగా కలచివేస్తుందని వారు రోదిస్తున్నారు. విద్యుత్ అధికారులు మాత్రం ఎక్కడ ఎమైతే మాకేంటి మాకు రావాల్సిన జీతం వస్తుందిగా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఏ ఒక్కరోజు సమయానికి విధులకు హాజరుకారని విద్యుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇట్టి విషయంపై అధికారులు పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## శానిటేషన్ కార్మికులకు మెడికల్ కాలేజీలో ఉద్యోగాలివ్వాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

ములుగు, జూన్ 7, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా వైద్యశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు, మెడికల్ కళాశాలలో నియామకమవుతున్న ఉద్యోగాలలో అవకాశం కల్పించాలని ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ములుగు జిల్లా వైద్యశాలలో గత ఏడు సంవత్సరములుగా థర్డ్ పార్టీ కాంట్రాక్టు లో పనిచేస్తున్న శానిటేషన్ విభాగానికి చెందిన వారికి అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు ఉండి కూడా వారికి అన్యాయం చేసే విధంగా, అధికారుల దగ్గర ఊడిగం చేసే కొందరు పావులు కదుపుతున్నారని అన్నారు. అతి తక్కువ వేతనంతో ఇన్ని సంవత్సరాలు పనిచేసిన శానిటేషన్ సిబ్బందికి అవకాశం కల్పించాలని, లేనట్లయితే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని జంపాల రవీందర్ హెచ్చరించారు.

## వరదల వలన ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వరదల కారణంగా ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్లు తీసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూచ (సీతక్క) అన్నారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు అనేక గ్రామాలు నీట మునిగి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితిని అధికారులు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ ఎడాది ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగకుండా అధికారులు ముందస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటల పరిస్థితిని గమనించి మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితిలో మరమ్మతులు అవసరమైతే నా దృష్టికి తీసుకు వస్తే డీఎంఎఫ్ట్ నిధులు మంజూరు చేస్తానని అధికారులకు మంత్రి హామీ ఇచ్చారు. కరకట్ట నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని, గోదావరి జంపన్న వాగు ఉధృతి మూలాన గత ఏడాది అనేక గ్రామాల్లో నీరు చేరి ముంపుకు గురైన పరిస్థితి నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముంపుకు గల కారణాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అధి కారులకు తెలిపారు. మారేడు గొండ చెరువు కట్ట నిర్మాణ పనులను వెంటనే ప్రారం భించాలని, రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అందరూ పని చేయాలని అధికారులకు మంత్రి సీతక్క సూచనలు చేశారు.



# ఇంటింటికి త్రాగునీరు అందించాలి

### మిషన్ భగీరథ సర్వే పారదర్శకంగా చేపట్టాలి

### ములుగు జిల్లా పరిపాలనాధికారి ఇలా త్రిపాఠి

ములుగు, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోని ఇంటింటికి మిషన్ భగీరథ త్రాగు నీరును అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాస్ రావు తో కలిసి మిషన్ భగీరథ సర్వే మొబైల్ అప్పికేషన్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే ముఖ్య ఉద్ధేశ్యంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ సర్వేకు శ్రీకారం చుట్టిందని ములుగు జిల్లా లో ఈ సర్వే ఎలాంటి ఇబ్బందులూ లేకుండా విజయవంతం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ సర్వే లో సర్వేయర్ కు కేటాయించిన గ్రామాలలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని, ఇంటికి నల్లా కనెక్షన్ ఉందా లేదా, ఉంటే ఆ కుటుంబానికి సరిపడ నీరు అందు తుందా లేదా, కనెక్షన్ ఉన్నా కూడా నల్లా పని చేయకపోతే ఎందుకు పని చేయం లేదనే అంశాలను పూర్తి వివరాలు మొబైల్ అప్లికేషన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అనం తరం మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మిషన్ భగీరథ సర్వే ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని, నల్లా కనెక్షన్ తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని నల్లా కనెక్షన్ లేని గృహాలకు త్వరలోనే నల్లా కనెక్షన్ లు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ సుభాష్, డీఈ హజార్, ములుగు ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓలు, ఏఈలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు వివోఏలు తది తరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన కేసులు పరిష్కరించుకోవాలి

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ

జనగామ టౌన్, ప్రభాతవార్త :

నేడు (శనివారం) నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన కేసులన్నిటిని పరిష్కరించుకోవాల్సిందిగా జనగామ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లాప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ, కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8న(శనివారం) జనగామ జిల్లాకోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్ కం ప్రధాన జిల్లా కోర్టు న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ, కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో సామరస్యంగా పరిష్క రించుకోదగిన కేసులలో రాజీ పడదగిన చెక్‌బౌన్స్ క్రిమినల్, సివిల్ వివాహ కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికిల్, యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటి కేసులు, బ్యాంకు కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర కేసులను కూడా పరిష్క రించుకోవాలని తెలియచేశారు. ఈ అవ కాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనగామ జిల్లా ప్రజలు మీమీ కేసులు ఏమైనా రాజీపడాల్సినవి ఉంటే శనివారం పెద్ద మొత్తంలో పాల్గొని రాజీపడదగిన కేసులన్నింటిని పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీగా

# మల్లన్న ఘన విజయం

మొదటి పేజీ తరువాయి

1,23,709, భారాస (రాకేశ్ రెడ్డి)కు 1,04,846 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం తీన్మార్ మల్లన్న 19వేల ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. భాజపా, స్వతంత్ర అభ్యర్థి అశోక్ ఎలిమినేషన్ తర్వాత కూడా మల్లన్న ఆధిక్యంలో ఉండటంతో గెలుపు ఖాయమనే అంచనాలు ఊపందు కున్నాయి. 1,55,095 కోటా విజేతను నిర్ణయించేందుకు రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపును గురువారం రాత్రి ప్రారంభించిన సంగతి తెలిసిందే. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఒక్కరొక్కరుగా ఎలిమినేషన్ అవుతూ వచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటాపోటీ కొనసాగింది. కౌంటింగ్‌లో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా కలెక్టర్ దాసరి హరిచందన అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఆర్ఓపై చేసిన ఆరోపణల నేపథ్యంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో మరింత జాగ్రత్త పడ్డారు. 52 మంది అభ్యర్థులు పోటీ చేసిన సంగతి తెలిసిందే. 42 మంది అభ్యర్థులను ఎలిమినేషన్ చేసినప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 896 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి 598 ఓట్లు, బీజేపీ అబ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి 399 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 218 ఓట్లు వచ్చాయి. 42 మంది ఎలిమినేషన్ అయినప్పుడు తీన్మార్ మల్లన్న 18,863 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. అప్పుడు మల్లన్న గెలుపు కోట 31,386 ఓట్లుగా నిర్ణయించుకున్నారు. 47 మంది ఎలిమినేషన్ అయిన తర్వాత రెండవ ప్రాధాన్యతలో కాంగ్రెస్‌కు 1489 ఓట్లు, బీఆర్ఎస్‌కు 848 ఓట్లు, బీజేపీకి 385 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 599 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 19,375 ఓట్ల మెజార్టీ లభించింది. మొత్తం ఓట్లు కాంగ్రెస్‌కు 1,24,899, బీఆర్ఎస్‌కు 1,05,524 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 43,956 ఓట్లు రాగా స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 30,461 ఓట్లు వచ్చాయి. రాత్రి 9 గంటల వరకు 47 మందిని ఎలిమినేషన్ చేయగా తీన్మార్ మల్లన్న 19,375 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. గెలుపు కోట చేరుకునేంతవరకు ఓట్ల లెక్కింపు చేయనున్నారు. మల్లన్న గెలుపు లాంఛనం అంటున్నారు. దాదాపు తీన్మార్ గెలుపు ఖాయం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలకు సిద్ధమయ్యారు. తీన్మార్ మల్లన్న గెలుపు లాంఛనం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.






## గ్రూప్-I పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్,జూన్7,ప్రభాతవార్త

ఈ నెల 9న జరుగనున్న గ్రూప్-1 పరీక్షకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. శుక్ర వారం ఎస్పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 12సెంటర్లలో 4412 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయ నున్నట్లు తెలిపారు. బయెమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని సౌక ర్యాలు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. అత్యవసర సేవలకు గాను ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ సిబ్బంది ఉంటారని, రెండు,మూడు సెంటర్లకు ఒక అంబులెన్స్ అందు బాటులో ఉంటుందన్నారు. 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష సెంటర్‌ల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జీరాక్స్ షాపులు తెరచి ఉంచ రాదన్నారు. ఆర్టీసి బస్సుల ద్వారా పరీక్ష సెంటర్ వరకు సౌకర్యం కల్పించామని బయెమోట్రిక్ వెరిఫికేషన్‌కు సిబ్బందికి సహకరించాలని కోరారు.



## మాల్దీవుల కౌన్సిల్ సభ్యుల పర్యటనకు ఏర్పాట్లు చేయండి

### బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్

పోచమ్మ మైదాన్,ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మహానగరంలో ఈనెల 17 నుంచి 19 వరకు మాల్దీవుల కౌన్సిల్ సభ్యుల పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కమిషనర్ పాల్గొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిడబ్ల్యు ఎంసి అవంబిస్తున్న పారిశుధ్య విధానాల అధ్యయనం క్షేత్రస్థాయి పర్యటనలతో పాటు బల్దియా అవలంబిస్తున్న పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజేంటేషన్ మోడల్ వైకుంఠ ధామ సందర్శన ఎఫ్ఎస్‌టిపి, ఎస్‌టిపి కేంద్రాల పర్యటన సాలిడ్ వేస్తే మేనేజ్‌మెంట్ అధ్యయనంన బయో మైనింగ్ విధాన పరిశీలన వంటి కార్యక్రమాల్లో పాల్గొనడానికి మాల్దీవుల దేశానికి చెందిన పలువురు కౌన్సిల్ సభ్యులు ఈనెల 17 నుంచి 19 వరకు మూడు రోజులు నగరంలో పర్యటించ నున్నారని ఇందు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కమిషనర్ అధి కారులు సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఈ కృష్ణారావు, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటి ప్లానర్ వెంకన్న, హెచ్ఓ రమేష్, ఈఈ సంజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లోనే రిజిస్ట్రేషన్ చేయించాలి

### మంత్రి సురేఖకు వినతి

వరంగల్ క్రైం, ప్రభాతవార్త :

వరంగల్ మండల పరిధిలోని రిజిస్ట్రేషన్లను వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖను కాంగ్రెస్ నాయ కుడు, న్యాయవాది శామంతులు శ్రీనివాస్ కోరారు. శుక్రవారం వరంగల్‌లోని మంత్రి సురేఖ క్యాంప్ కార్యాలయంలో ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ ప్రజలు హనుమకొండకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించు కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు సంవత్సరాల నుంచి వరంగల్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వరంగల్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. మంత్రి సురేఖ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

